TGTEL/25/A3603

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

PUBLISHED FROM HYDERABAD AND VIJAYAWADA

హైదరాబాద్ సంపుటి: 01 సంచిక: 215 ఆదివారం, జూన్ 21, 2026 పేజీలు :8 వెల.1/-

ఆరోగ్యవంతమైన మెడ్చల్ కోసం నమ్మకమైన వైద్య నిపుణులు

అత్యుత్తమమైన సేవలు,

ప్రతి అడుగులో మరింత శ్రద్ధ.

జైత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

మా ప్రత్యేకతలు
- అత్యవసర & క్రిటికల్ కేర్
- ప్రమాద సేవలు
- ప్రసూతి & గైనకాలజీ
- ఆర్థోపెడిక్స్
- జాయింట్ రీప్లేస్‌మెంట్స్
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ
- పిల్లల వైద్యం & శిశు సంరక్షణ
- న్యూరాలజీ • న్యూరోసర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ • పల్మనాలజీ
- యూరాలజీ • డెర్మటాలజీ
- సైకియాట్రీ • ఫిజియోథెరపీ




నమ్మకమైన వైద్యం | నైతిక వైద్య సేవలు | చికిత్సే ముందుగా | నిపుణుల క్లినికల్ సంరక్షణ

అన్ని ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సౌకర్యం | 24/7 అత్యవసర సేవలు | అత్యాధునిక అంబులెన్స్

+91 85230 89599 +91 86889 09384

www.jaitrahospitals.com • ITI పక్కన, NH 44, చంద్ర నగర్, మెడ్చల్, తెలంగాణ - 501401.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతుల కల్పన బాధ్యత నాదే



హైదరాబాద్: 'గురుకుల విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, గ్రూప్ అధికారులుగానే కాకుండా దేశాన్ని ఏలే పాలకులుగా ఎదగాలి. ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి 100 మంది అంబేద్కర్‌లు తయారు కావాలి. మీరంతా (విద్యార్థులు) తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలిం. దేశాన్ని నడిపించే శక్తిగా ఎదగాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో విద్య, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. రాష్ట్రవ్యాప్తంగా 27.50 లక్షల మంది విద్యార్థులకు కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అలాగే గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి అన్న--అక్క మెంటార్‌షిప్ కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. అలాగే సుమారు రూ.150 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడామౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్ స్కూళ్ల కంటే మెరుగ్గా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటే అద్భుత ఉదాహరణ అన్నారు.

**విధ్వంసం నుంచి వికాసం వైపు..**

'అరవై ఏళ్ల సుదీర్ఘ పోరాటం, వందలాది మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలతో తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని ప్రజాప్రభుత్వం సంపూర్ణంగా విశ్వశిస్తోంది. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ బడుల మూసివేతతో విధ్వంసమైన విద్యా వ్యవస్థను వికాసం వైపు నడిపించాలని నిర్ణయించింది. అందుకే బడ్జెట్లో విద్య కోసం 8.5 శాతం నిధులు కేటాయించాం. విద్యాభివృద్ధికి రూ. 26,600 కోట్లు కేటాయించాం. దీన్ని ఖర్చుగా కాకుండా ంభవిష్యత్ తరాలకు పెట్టుబడిగా భావిస్తున్నాం. మేం అధికారంలోకి రాగానే డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచాం.' అని సీఎం రేవంత్ వివరించారు.

**విద్యా వ్యవస్థ ప్రక్షాళన కోసమే..**

'విద్యా శాఖకు మంత్రి లేడంటూ కొందరు మాట్లాడుతున్నారు. పదేళ్లు వాళ్లు చేసిన విధ్వంసంతో వందేళ్ల నష్టం జరిగింది. అందుకే విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి పేదలకు విద్య అందించాలని విద్యా శాఖను నా దగ్గరే పెట్టుకున్నా. ప్రీ ప్రైమరీ విధానం తీసుకొచ్చి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరిస్తున్నాం. కుల వ్యవస్థను రూపుమాపాలనే లక్ష్యంతో సమీకృత గురుకులాలను తీసుకొస్తున్నాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరు చేశాం. వచ్చే విద్యా సంవత్సరంలో 119 పాఠశాలలను ప్రారంభిస్తాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌తో దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలుపుతాం. ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. బంగారు పతకాలు సాధించే బాధ్యతను రాష్ట్ర విద్యార్థులపై పెడుతున్నాం' అని సీఎం రేవంత్ చెప్పారు.

**బ్లూకాలర్ ఉద్యోగాల కల్పనపై దృష్టిపెట్టాం**

'ఏఐ తుపానుతో కోట్లాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. అందుకే బ్లూ కాలర్ ఉద్యోగాల కల్పన వైపు దృష్టి సారించాం. యువతకు నైపుణ్యాన్ని అందిస్తున్నాం. ఆంగ్లంతోపాటు జర్మన్, జపానీస్ భాషలను నేర్పిస్తున్నాం. ఐటీఐలను ఏటీసీలుగా మార్చాం. స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. విద్యార్థుల్లో నైపుణ్యాలకు పదునుపెట్టి గొప్ప వాళ్లుగా తీర్చిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. రేపటి భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది. మన తలరాతను మార్చేది చదువొక్కటే. మీరంతా శ్రద్ధతో చదవండి. మీకేం కావాలో ఇచ్చే బాధ్యత మీ అన్నగా నేను తీసుకుంటా' అని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**డ్రగ్స్‌రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యం: గవర్నర్**

తెలంగాణను మాదకద్రవ్యాల రహితంగా మార్చడమే తన లక్ష్యమని గవర్నర్ శివప్రతాప్ శుక్లా చెప్పారు. గతంలో హిమాచల్ గవర్నర్‌గా పనిచేసిన తాను ఆ రాష్ట్రాన్ని డ్రగ్స్‌రహితంగా తయారు చేసినట్లు గుర్తుచేశారు. డ్రగ్స్ నిర్మూలనపై ఇంటి నుంచే విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం కూడా నషా ముక్త్ భారత్ కోసం కృషి చేస్తోందన్నారు. మంచిపని చేసే ప్రభుత్వానికి మద్దతు ఉంటుందని.. రేవంత్ ప్రభుత్వాన్ని ప్రోత్సహిస్తానన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగితే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.

# గ్రేటర్ లో ఎన్నికలకు జనసేన కసరత్తు



హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్): తెలంగాణలో పోటీ చేస్తామని ప్రకటించిన పవన్ కళ్యాణ్.. ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఇప్పటికే హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ఉండగా.. తాజాగా మరో కొత్త పార్టీ ఆఫీస్‌ను ప్రారంభించనున్నారు. తెలంగాణలో జనసేనను బలోపేతం చేయడంలో భాగంగా మణికొండలో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని నిర్మించారు. ఇక రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో జనసేన బరిలో ఉంటామని ప్రకటించిన పవన్.. కసరత్తు మొదలుపెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీ అధికార కూటమిలో భాగం కాగా.. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు. ఈ క్రమంలోనే ఇటీవలి కాలంలో తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జనసేన పార్టీ సభ నిర్వహణకు పోలీసులు, హైకోర్టు అనుమతులు ఇవ్వకపోవడం.. అధికార కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేయడంతో.. వాటన్నింటికీ సమాధానంగా.. తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని తేల్చి చెప్పిన పవన్ కళ్యాణ్.. ఏ పార్టీ కలిసి వచ్చినా, రాకపోయినా.. ఒంటరిగానైనా బరిలోకి దిగుతామని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణలోనూ జనసేన పార్టీకి క్షేత్రస్థాయిలో బలం పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణపై జనసేన పార్టీ ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన సేన ప్రస్థానం కార్యక్రమంలో తెలంగాణ గురించి ప్రస్తావించడం.. హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస సంఘటనలతో.. పవన్ కళ్యాణ్ తెలంగాణపై దృష్టి పెట్టినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. దీంతో తెలంగాణ జనసేన నేతల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. ఇందులో భాగంగానే రాష్ట్రంలో జనసేన పార్టీని విస్తరించడంలో భాగంగా హైదరాబాద్ మణికొండలో కొత్తగా నిర్మించిన జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం పనిచేయనుంది. రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీని బలోపేతం చేయడంతోపాటు.. పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఈ కొత్త ఆఫీసును ప్రారంభించనున్నట్లు జనసేన వర్గాలు చెబుతున్నాయి.

## ప్ర రా బి నేటిమాట..

సహాయం కోసం చేయి చాచడం
మార్పుకు భయపడడం
గత జ్ఞాపకాలలో జీవించడం
మనకు మనం తక్కువ చేసుకోవడం
అతిగా ఆలోచించడం
ఈ అయిదు దూరం చేసుకోవాల్సిన అలవాట్లు."హొహొహొ-
"నిజాయితీతో జీవించే వ్యక్తులపై సమాజంలో నమ్మకం, గౌరవం, బలమైన బంధాలు ఏర్పడతాయి

- ప్రమీల రాణి బి

# యోగా కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్: ఆదివారం జరగబోయే యోగా దినోత్సవ 24గంటల కౌంట్ డౌన్ కు సంబంధించి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. రేపు ఉదయం 5:30 నిమిషాలకు ప్రారంభం కానున్న యోగ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, పలువురు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. 2014 లో ఐక్యరాజ్యసమితి జూన్ 21 రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించినప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


ప్రపంచవ్యాప్తంగా భారత విదేశాంగ శాఖ కార్యాలయాలు ఉన్న వివిధ దేశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. యోగ అనేది మానవ జీవితంలో అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్న అంశమని ఆయన అన్నారు. భారతీయ అతి ప్రాచీన సంస్కృతిలో భాగంగా ఉన్న యోగాను



ప్రధాని మోడీ ప్రపంచానికి పరిచయం చేశారని స్పష్టం చేశారు. మానసిక ప్రశాంతతకు శారీరక ఉల్లాసానికి యోగ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా రోజున విధిగా యోగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. యోగ దినోత్సవం కార్యక్రమానికి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు సామాజిక కార్యకర్తలు ఆరోగ్య నిపుణులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.

# భగీరధ్ కు బెయిల్

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్): తెలంగాణలో గత నెల రోజులుగా హాట్ టాపిక్‌గా ఉన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. భగీరథ్‌కు ఎట్టకేలకు మల్కాజ్‌గిరి కోర్టులో ఊరట లభించింది. దాదాపు నెల రోజులుగా చర్లపల్లి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న అతనికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఒక మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో భగీరథ్‌పై కఠినమైన పోక్సో కేసు నమోదైన సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రి కొడుకు కావడం, పైగా సున్నితమైన కేసు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ అంశం పెద్ద చర్చనీయాంశంగా మారింది. కొన్ని రోజులు అజ్ఞాతంలోకి వెళ్లిన భగీరథ్.. మే 17న పోలీసుల ముందుకు వచ్చి సరెండర్ అయ్యాడు. ఆ తర్వాత మేడ్చల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో చర్లపల్లి జైలుకు తరలించారు. బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురవడంతో నెల రోజులకు పైగా జైల్లోనే గడపాల్సి వచ్చింది. తాజాగా ఇంజనీరింగ్ పరీక్షల నేపథ్యంలో, భగీరథ్ కు కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో, భగీరథ్ జైలు నుంచి బయటకు



రానున్నారు. ఈ హైప్రొఫైల్ కేసులో తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండ దేశవ్యాప్తంగా చర్చు దారి తీసింది. ఒక కేంద్రమంత్రి కుమారుడు నిందితుడిగా ఉండటం, కేసులో తీవ్రమైన పోక్సో చట్టం సెక్షన్లు నమోదు కావడంతో పోలీసులు కూడా దీనిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దాదాపు నెల రోజులపాటు జైలు జీవితం గడిపిన భగీరథ్, లీగల్ ప్రొసీడింగ్స్ పూర్తి చేసుకొని చర్లపల్లి జైలు నుంచి శనివారం సాయంత్రం అధికారికంగా విడుదలయ్యే ఛాన్స్ ఉంది. హైదరాబాద్ శివారులోని పేట్ బషీర్‌బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మే 8వ తేదీ రాత్రి పది గంటల సమయంలో బండి భగీరథ్‌పై తొలి ఎఫ్‌ఐఆర్ నమోదు అయ్యింది. ఒక మైనర్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలి తల్లి తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ప్రకారం... 2025 డిసెంబర్ 31వ తేదీ రాత్రి న్యూ ఇయర్ వేడుకల సమయంలో బండి భగీరథ్, 17 ఏళ్ల తన కుమార్తెపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపించారు. తీవ్రమైన ఆరోపణలు రావడంతో పోలీసులు ఈ కేసును ప్రాథమిక దర్యాప్తు చేసి, నిందితుడిపై బీఎన్‌ఎస్‌లోని సెక్షన్ 74, సెక్షన్ 75తోపాటు పో??సో యాక్ట్ 2012లోని సెక్షన్ 11, 12 కింద కేసు నమోదు చేశారు.

# పంటలు కొనుగోలు చేయకుంటే కాంగ్రెస్ నేతల కాలర్ పట్టుకోండి – కేటీఆర్

- **కాంగ్రెస్ నాయకులను ఎక్కడికి అక్కడ నిలతీయండి**
- **కానీ ఆత్మ స్థైర్యం కోల్పవద్దు**
- **ఈరోజు రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన హత్యలే**
- **రెండేళ్లు రైతన్నలు ధైర్యంగా ఉండండి**
- **మళ్లీ కేసీఆర్ వస్తాడు ఒక్కొక్క రైతన్నను కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటాడు**
- **కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం అస్తవ్యస్తమైంది ?**
- **సంక్షోభంలో కురుకుపోయింది ప్రాణాలు తీసుకుని కుటుంబాలను అనాధలు చేయవద్దు**
- **ఆత్మ స్థైర్యంతో ఉండండి..**



హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్): 2 సంవత్సరాల తర్వాత మేము మీకు అండగా ఉంటాము అప్పటిదాకా కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూనే ఉంటాము పోరాడుతూనే ఉంటాము ఆదిలాబాద్ లో జొన్న పంట కొనుగోలు చేయకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న పాండురంగ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్ పాండురంగ కుటుంబానికి మూడు లక్షల ఆర్థిక సాయం అందజేత పాండురంగ కుటుంబానికి 25 లక్షల తక్షణ ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలిపాండురంగ పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి తాను పండించిన జొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లా, సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన ఆదర్శ రైతు పాండురంగ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఆత్మహత్య చేసుకున్న రైతన్న పాండురంగ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ. 3,720 వస్తుందని ఆశించి నెల రోజుల పాటు మార్కెట్ యార్డ్‌లోనే జొన్నల కుప్ప వద్ద ఆయన పడిగాపులు కాశారని, కానీ ఆఖరికి క్వింటాల్‌కు రూ. 50 లంచం అడిగే దుస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోయి ఆఖరికి తన పంట కుప్పపైనే పాండురంగ విషం తాగి చనిపోవడం రాష్ట్ర వ్యవసాయ దుస్థితికి అద్దం పడుతోందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లు రూ. 500 బోనస్ ఇవ్వకపోగా, ప్రైవేటు మార్కెట్లో రూ. 2,000 కే అమ్ముకునే దయనీయ పరిస్థితిని ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. పాండురంగ కుటుంబానికి ఉన్న రూ. లక్షన్నర రుణంలో ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదని ఆయన భార్య కన్నీరుమున్నీరుగా విలపించారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం మూడు సార్లు రైతుబంధును ఎగ్గొట్టిందని, కనీసం రైతు బీమా ప్రీమియం కూడా కట్టకపోవడం వల్ల దాదాపు 7 వేల క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాండురంగ బాధిత కుటుంబానికి అండగా నిలబడాలన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ తరపున రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేశామని తెలిపిన కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆ కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా (నష్టపరిహారం) చెల్లించి తీరాలని డిమాండ్ చేశారు. అలాగే చదువుకుంటున్న ఆయన ముగ్గురు పిల్లల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుని, వారికి ప్రత్యేకంగా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని స్పష్టం చేశారు. రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకుని తమ కుటుంబాలను అనాథలను చేయవద్దని, ధైర్యంగా పోరాడాలని కేటీఆర్ రాష్ట్ర రైతులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం పంటలు కొనకపోతే నాయకుల కాళ్లు పట్టుకోవద్దని, వాళ్ళ కాలర్ పట్టుకుని నిలదీయాలని, రోడ్డెక్కకుండా కాంగ్రెస్ నాయకుల ఇళ్ల ముందు కూర్చొని తమ హక్కుల కోసం ప్రశ్నించాలని సూచించారు. రైతులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రెండేళ్లలో మళ్ళీ కేసీఆర్ గారు వస్తారని ఆయన భరోసా ఇచ్చారు.

# సంపాదకీయం

ఆదివారం, జూన్ 21, 2026

## అపహాస్యమవుతున్న హాస్యం

ప్రస్తుత డిజిటల్ యుగంలో స్టాండప్ కామెడీ సంస్కృతి యువతను విపరీతంగా ఆకట్టుకుంటోంది. అయితే, ఈ మధ్యకాలంలో హాస్యం పండించడం కంటే వివాదాలు సృష్టించడమే దీని ప్రధాన లక్షణంగా మారిందా అనే అనుమానాలు బలపడుతున్నాయి. కామెడీ క్లబ్‌లలో లేదా సోషల్ మీడియా రీల్స్‌లో వ్యక్తమవుతున్న కొన్ని అభిప్రాయాలు, జోకులు నవ్వు తెప్పించకపోగా, వినేవారికి తీవ్ర అసహ్యం కలిగిస్తున్నాయి. హాస్యానికి , ఎగతాళికి, అవమానపర్చడానికి , అసభ్యతకు మధ్య ఉన్న లక్ష్మణ రేఖను కొందరు పూర్తిగా విస్మరిస్తుండటంతో ఈ సరిహద్దుల వివాదం ఇప్పుడు పోలీస్ స్టేషన్లు, కోర్టుల వరకు వెళ్తోంది. ఇలాంటి వివాదాల్లో చిక్కుకుంటున్న వారిలో ఎక్కువ మంది ప్రొఫెషనల్ కామిక్స్ కాకపోవడం గమనార్హం. ఐటీ రంగానికి చెందిన టెకీలు, వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్లు, ఇతర రంగాల వారు కేవలం పార్ట్-టైమ్ క్రేజ్ కోసం మైక్ పట్టుకుని స్టేజ్ ఎక్కుతున్నారు. గతంలో ఒక ప్రదర్శనలో ఐదేళ్ల చిన్నారిపై అత్యంత అసహ్యకరమైన, లైంగిక కోణంలో జోకులు వేసిన ఉదంతం దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఇటీవల ముంబై, గురుగ్రామ్‌లలో జరిగిన 370 రూపాయల బిర్యానీ వివాదం కూడా తీవ్ర చర్చకు దారితీసింది. మహిళల ఆత్మగౌరవాన్ని, సమ్మతిని కించపరిచేలా ప్రేక్షకులు మాట్లాడిన మాటలను సదరు కమెడియన్ అడ్డుకోకుండా ప్రోత్సహించడంపై జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. దీనివల్ల సదరు వ్యక్తులు తమ చేతులా కెరీర్లను పాడుచేసుకోవడమే కాకుండా, ఉద్యోగాలు కోల్పోయి చట్టపరమైన ఇబ్బందులు కొనితెచ్చుకుంటున్నారు. రాజకీయ విమర్శల పేరుతో నేతల వ్యక్తిగత, కుటుంబ జీవితాలను కించపరిచేలా మాట్లాడటం స్టాండప్ కామెడీ కాదు.. అది ముమ్మాటికీ వ్యక్తిత్వ హననమే. రాజకీయ నాయకులను టార్గెట్ చేస్తూ కామెడీ చేయడం ఈ రంగంలో ఒక సాధారణ అంశమే అయినప్పటికీ, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులపై కొందరు కమెడియన్లు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. హైదరాబాద్‌కు చెందిన కమెడియన్ అనుదీప్ కాటికాల పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబ వ్యవహారాలను ఎగతాళి చేస్తూ చేసిన వ్యాఖ్యలపై జనసేన శ్రేణులు తీవ్రంగా మండిపడ్డాయి. ఫలితంగా ఏపీ పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు వెళ్లి మరీ అతడిని అరెస్ట్ చేయాల్సి వచ్చింది. అలాగే మరో కమెడియన్ శరత్ ఉదయ్ గతంలో చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌లను ఉద్దేశించి చేసిన పాత జోకులపై బెంగళూరులో జరుగుతున్న లైవ్ షోలో కొందరు అభిమానులు గొడవకు దిగి, బలవంతంగా క్షమాపణలు చెప్పించడం కూడా పెద్ద సంచలనంగా మారింది. రాజకీయ విమర్శలు, వ్యంగ్యం అనేది ప్రజాస్వామ్యంలో సహజం. అమెరికా, యూరప్ దేశాల్లో అధ్యక్షులపైనే తీవ్రమైన జోకులు వేస్తుంటారు. కానీ, అక్కడ ఆ వ్యంగ్యం వారి విధానాలు, నిర్ణయాలపై ఉంటుంది తప్ప వారి వ్యక్తిగత జీవితాల మీద, భార్యాపిల్లల మీద ఉండదు. మన దగ్గర జరుగుతున్న పొరపాటు ఇదే. పవన్ కల్యాణ్ గత వైవాహిక జీవితాన్ని ప్రస్తావించడం, లేదా చంద్రబాబు నాయుడిపై జరిగిన పాత హత్యాయత్న ఉదంతాలను హాస్యాస్పదం చేయడం ఏమాత్రం ప్రొఫెషనలిజం అనిపించుకోదు. కామెడీ పేరుతో సినీ సెలెబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలుగు స్టాండప్ కమెడియన్ అనుదీప్ కటికాల అరెస్ట్ అయ్యారు. కాకినాడ పోలీసులు ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనుదీప్ సినిమా సెలెబ్రిటీలను కించపరుస్తూ కామెడీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నిహారిక, రామ్ చరణ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ వీడియోలను చూసిన మెగా అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. షో జరుగుతున్న చోటుకు వెళ్లారు. అయితే, ఈ విషయం తెలుసుకున్న అనుదీప్ అక్కడినుంచి పరారయ్యాడు. రెండు రోజుల తర్వాత మెగా కుటుంబానికి క్షమాపణ చెబుతూ వీడియో రిలీజ్ చేశాడు. అయినా లాభం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే జనసేన పార్టీ ఈస్ట్ గోదావరి జాయింట్ సెక్రటరీ బడే వెంకట కృష్ణ.. కాకినాడ పోలీస్ స్టేషన్‌లో అనుదీప్‌పై ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకున్న కాకినాడ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నవ్వులు పూయించాల్సిన వేదికలు కాస్తా, రాజకీయ కక్షలకు, వ్యక్తిగత దూషణలకు సాధనాలుగా మారుతుండటంతోనే సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోందిఈ పరిణామాలన్నీ స్టాండప్ కామెడీ రంగంలో సెల్ఫ్ సెన్సార్‌షిప్ ఎంత అవసరమో గుర్తుచేస్తున్నాయి. కేవలం కొన్ని వ్యూస్ కోసం, చప్పట్ల కోసం , వైరల్ అవ్వాలనే తాపత్రయంతో సమాజం అంగీకరించని హద్దులను దాటడం వల్ల కెరీర్‌లు ముగిసిపోతాయి తప్ప గుర్తింపు రాదు. చట్టం తన పని తాను చేసుకుపోతున్న తరుణంలో.. హాస్యం అంటే ఎదుటివారిని నొప్పించడం కాదు, మెప్పించడం అనే కనీస ధర్మాన్ని కమెడియన్లు తెలుసుకోకపోతే ఈ వేదికల ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది.

- ఎడిటర్

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి




**అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**

**మధ్యాహ్నం 1.30 గంటల తరువాత లోనికి అనుమతి ఉండదు**

**ఎలక్ట్రానిక్ ఉపకరణాలను వెంట తెచ్చుకోవద్దు**

**పునః నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష**

నిజామాబాద్, జూన్ 20 : ఈ నెల 21న (ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు జరగనున్ననీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. నీట్ పరీక్ష పునః నిర్వహణ ఏర్పాట్లపై శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా నీట్ పరీషను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 3456 మంది పరీక్షకు హాజరు కానున్నారని, ఈ మేరకు జిల్లా కేంద్రంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నాగారంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాల, బోధన్ పట్టణంలో రైల్వే గేట్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో, డిచ్పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిల్డింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కళాశాల బిల్డింగ్, మాక్లూర్ లోని శ్రీ బిగాల కృష్ణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు. కాగా, అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. బయోమెట్రిక్ సమయంలో ఏదైనా సమస్య తలెత్తి ధృవీకరణ పూర్తి కాకపోయినా, అభ్యర్థులను పరీక్షా గదిలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారని, అయితే అభ్యర్థులు లిఖితపూర్వక హామీ పత్రాన్ని సమర్పించాలని, హామీ పత్రం నమూనా పరీక్షా కేంద్రంలో అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డు తమ వెంట తెచ్చుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడవని అన్నారు. అన్ని కేంద్రాలలో తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కాగా, నీట్ పరీక్ష రోజున రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఉండే అవకాశం ఉన్నందున విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలని అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలేకు సూచించారు.

# హై సెక్యూరిటీ జోన్ లలో స్పై కెమెరాలు

ఛండీఘడ్ జూన్ 20, (న్యూస్ పల్స్) అమృత్‌సర్‌లోని అత్యంత భద్రతా ప్రాంతాల్లో రహస్యంగా అమర్చిన కెమెరాలు గుర్తించబడ్డాయి. ఈ ప్రాంతాలు సైనిక ఉన్నతాధికారులు తిరిగే ప్రదేశాలు. కెమెరాలు మూడు నెలలుగా పనిచేస్తున్నాయని తెలిసింది. ఇవి సౌరశక్తి (సోలార్ పవర్)తో నడిచే సీసీటీవీ కెమెరాలు. అమృత్‌సర్ నగరం మొత్తాన్ని కవర్ చేసేలా అమర్చబడ్డాయి. ఈ కెమెరాలు రహస్యంగా



ఉండేలా డిజైన్ చేయబడ్డాయి, కాబట్టి వాటిని సాధారణంగా గుర్తించడం కష్టం. శత్రువల చేతికి డేటా.. ఈ కెమెరాలు సిమ్ కార్డుల సాయంతో రికార్డ్ చేసిన దృశ్యాలను నేరుగా పాకిస్తాన్, కెనడాకు పంపుతున్నాయి. ముఖ్యంగా, భారత సైన్యం యొక్క ఎక్స్ కార్ప్స్, హెడ్‌క్వార్టర్స్, సైనిక హౌసింగ్ కాలనీలు, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, విమానాశ్రయం వంటి సున్నితమైన ప్రాంతాలను లైవ్‌గా నిఘా వేస్తున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలు ఈ దృశ్యాలను నేరుగా చూస్తున్నట్లు సమాచారం వెల్లడైంది. సోలార్ పవర్ వల్ల కెమెరాలు రాత్రింబగళ్లు పనిచేయగలిగాయి, సిమ్ కార్డులు దూర ప్రాంతాలకు డేటా పంపడానికి సహాయపడ్డాయి. ఇద్దరి అరెస్టు.. ఈ వ్యవహారంలో ఇద్దరు వ్యక్తులను అమృత్‌సర్ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. వారి సహాయంతో కెమెరాలు అమర్చినట్లు, డేటా ప్రసారం చేసినట్లు తేలింది. పోలీసులు ఈ కెమెరాలు ఎలా అమర్చబడ్డాయి, ఎవరి సహాయంతో అనే విషయాలపై విస్తృతంగా విచారణ చేస్తున్నారు. ఈ అరెస్టులు ఈ వ్యవహారాన్ని మరింత లోతుగా పరిశీలించడానికి సహాయపడ్డాయి. ఎలా గుర్తించారు.. ఈ రహస్య కెమెరాలు భద్రతా దళాలు నిర్వహించిన రొటీన్ నిఘా పర్యటనలో గుర్తించబడ్డాయి. సాధారణంగా ఇలాంటి ప్రాంతాల్లో అదనపు పరికరాలు ఉన్నాయేమో అని తనిఖీ చేస్తుంటారు. ఈ కెమెరాలు చిన్నవిగా, రహస్యంగా ఉండటం వల్ల మొదట్లో గుర్తించడం కష్టం అయింది. కానీ సాంకేతిక పరిశీలనలో వాటి ఉనికి బయటపడింది. భద్రతకు సవాల్.. ఈ సంఘటన జాతీయ భద్రతపై తీవ్రమైన సవాల్‌గా మారింది. సైనిక ఉన్నతాధికారుల కదలికలు, ముఖ్యమైన సంస్థలు, విమానాశ్రయం వంటి సున్నితమైన ప్రాంతాలపై రహస్య నిఘా ఏర్పాటు చేయడం అనేది సాధారణ నేరం కాదు. ఇది విదేశీ శక్తులు లేదా ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో ఎలా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయో చూపిస్తుంది. సోలార్ పవర్, సిమ్ కార్డుల ఉపయోగం ఈ కెమెరాలను గుర్తించడం కష్టతరం చేసింది. దృశ్యాలు నేరుగా పాకిస్తాన్, కెనడాకు వెళ్లడం అంతర్జాతీయ కోణాన్ని కూడా సూచిస్తుంది. ఇది భారతదేశం యొక్క భద్రతా వ్యవస్థలో లోపాలను బయటపెట్టింది. అయితే, ఈ సంఘటన నుంచి ముఖ్యమైన పాఠం ఏమిటంటే భద్రతా ప్రాంతాల్లో నిరంతర నిఘా, సాంకేతిక పర్యవేక్షణ అవసరం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, సాంకేతిక సామర్థ్యాలు మెరుగుపరచడం, అంతర్జాతీయ సహకారం పెంచడం, స్థానిక స్థాయిలో అప్రమత్తత పెంచడం అవసరం

# రెబల్స్ ఎత్తులు..దీదీ పై ఎత్తులు



న్యూఢిల్లీ, జూన్ 20 (న్యూస్ పల్స్) తిరుగుబాటు ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు తృణమూల్ కాంగ్రెస్ శుక్రవారం వినతిపత్రం అందజేసింది. రెబల్స్‌పై వేర్వేరుగా మొత్తం 20 అనర్హత పిటిషన్లను ఓం బిర్లాకు అందించినట్టు మమతా బెనర్జీ మేనల్లుడు, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. తాము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (లో విలీనమయ్యామని, సభలో తమను ఒక ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని రెబెల్ ఎంపీలు చేసిన వాదన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. సమావేశం అనంతరం మాట్లాడిన బెనర్జీ.. రెబెల్ ఎంపీలు అంతకుముందే స్పీకర్‌ను కలిసి తమను తాము ఒక ప్రత్యేక గ్రూపుగా పరిచయం చేసుకున్నారని చెప్పారు. "20 మంది స్పీకర్‌ను కలిసి తమను ఒక ప్రత్యేక గ్రూపుగా పరిగణించాలని కోరారు. ఆ తర్వాత, ఆ ఎంపీలు ఔఅఖఎ అనే మరో పార్టీలో చేరినట్లు చెప్పుకున్నారని మాకు తెలిసింది.. ఈ గ్రూపు పేరు ఎవరూ వినలేదు.. కనీసం వారు కూడా ఈ పార్టీ పేరు వినలేదు.. పదో షెడ్యూల్‌లోని సెక్షన్ 2 ప్రకారం, ఒక సభ్యుడు స్వచ్ఛందంగా తన అసలు పార్టీ సభ్యత్వాన్ని వదులుకుంటే, అతడు తన సీటును కోల్పోతాడు... కాబట్టి, వారు ఒక పార్టీ గుర్తుపై గెలిచి, రెండేళ్ల తర్వాత కొత్త పార్టీలో చేరుతున్నామని చెబుతుంటే వారు సభ్యత్వాన్ని రద్దు చేయాలి" అని ఆయన అన్నారు. "ఈ పిటిషన్లను వీలైనంత త్వరగా పరిష్కరించాలని మేము డిమాండ్ చేశాం... మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా చెప్పింది" అని అభిషేక్ వ్యాఖ్యానించారుప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు లేదా నాయకుడి నియామకం వంటి రెబల్స్ ఇతర డిమాండ్లను ఆయన ద్వితీయమైనవిగా పేర్కొన్నారు. రెబల్స్ కోరుకుంటే భవిష్యత్ ఎన్నికలలో ఏ పార్టీ టిక్కెట్‌పైనైనా పోటీ చేయవచ్చని, అయితే పార్టీని వీడటం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలను వారు ముందుగా ఎదుర్కోవాలని బెనర్జీ అన్నారు. వారు రాజ్యాంగాన్ని బలహీనపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. 'వారు పదో షెడ్యూల్‌ను అపహాస్యం చేశారు.. వారు తమ మనస్సాక్షిని, గౌరవాన్ని అమ్ముకున్నారు. బెంగాల్ ప్రజలు వారిని క్షమించరు" అని అభిషేక్ బెనర్జీ మండిపడ్డారు. "వారికి కేంద్ర భద్రత ఉంది. అది పోవాలి. ఎవరూ వారితో నిలబడరు. వారు ఈడీ, సీబీఐలకు భయపడి పార్టీని వీడారు. కోట్లాది రూపాయల ఆశ చూపి, బెదిరింపులతో, భయాలతో ఇలా చేశారు. ఇక్కడ సమాన అవకాశాలు లేవు." అని పేర్కొన్నారుమహారాష్ట్రలోని శివసేనలో ఇటీవల జరిగిన పరిణామాలను కూడా అభిషేక్ ప్రస్తావించారు "మహారాష్ట్రలో శివసేనను విచ్ఛిన్నం చేయడానికి వారు ఎలా ప్రయత్నిస్తున్నారో మనం చూశాం.. వారు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలలో పోటీ చేయడం లేదు. ఎన్నికల సంఘం, సీబీఐ, ఈడీలను దుర్వినియోగం చేస్తున్నారు" అని బీజేపీపై బెనర్జీ ఆరోపణలు చేశారు. రెబల్స్‌ను ఒక ప్రత్యేక వర్గంగా గుర్తించాలన్న డిమాండ్‌పై నిర్ణయం తీసుకునే ముందు, తన అభిప్రాయాలను తెలియజేయాల్సిందిగా తృణమూల్ కాంగ్రెస్ లోక్‌సభ నేతను స్పీకర్ ఆహ్వానించిన నేపథ్యంలో శుక్రవారం ఈ సమావేశం జరిగింది. జూన్ 10న తృణమూల్ కాంగ్రెస్ నుంచి ఒక ప్రత్యేక వర్గంగా చెప్పుకుంటున్న ఏ గ్రూపునకు కూడా ఎలాంటి గుర్తింపు, హోదా లేదా సౌకర్యం కల్పించవద్దని కోరుతూ బెనర్జీ స్పీకర్‌కు లేఖ రాశారు. ప్రస్తుతం ఉన్న ఒక రాజకీయ పార్టీలోనే మరొక ప్రత్యేక గ్రూపుగా ఏర్పడటానికి రాజ్యాంగం, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అనుమతించవని ఆయన వాదించారు. తృణమూల్ కాంగ్రెస్‌ను ఒకే ఒక రాజకీయ పార్టీగా పరిగణించాలని, సభలో దాని ద్వారా అధికారికంగా నియమించిన నాయకుడు, విప్ ద్వారా మాత్రమే ఆ పార్టీకి ప్రాతినిధ్యం ఉండాలని బెనర్జీ కోరారు. అలాగే ఈ విషయంపై తమ వాదనను వినిపించడానికి పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును బెనర్జీ ఇక్కడ ఉదహరించారు. పదో షెడ్యూల్ కింద పార్టీలో చీలిక వచ్చింది అనే వాదనను సమర్థించుకునే అవకాశం ఇకపై లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత చట్టపరమైన నిబంధనల ప్రకారం ఒకే ఒక రాజకీయ పార్టీని గుర్తించాల్సి ఉంటుందని, అంతే తప్ప పార్టీలోని ప్రత్యర్థి వర్గాలకు గుర్తింపు ఇవ్వడం కుదరదని ఆయన స్పష్టం చేశారు.

## మూడేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

మేడ్చల్‌చింతల్ లోని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేపీ వివేకానంద మీడియా సమావేశం నిర్వహించారు. అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మూడేళ్లుగా మోసం చేస్తుందని మండి పడ్డారు. రాష్ట్ర నాయకుల మాట నమ్మకం లేక రాహుల్ గాంధీ ని రాష్ట్రానికి తీసుకొచ్చి రైతులకు డిక్లరేషన్ ఇస్తామని ..అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇవ్వాళ రైతుల ఉసురు తీస్తుంది అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా వారి ప్రాణాలను తీస్తుంది. వ్యవసాయం కోసం బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను రద్దు చేసి, రైతుల ను నిండా ముంచిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతుబంధు వేయలేక,వ్యవసాయానికి అవసరమైన ఎరువులు ఇవ్వలేక రైతులను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆరోపించారు.

రైతు బీమా పథకాన్ని ప్రతి ఒక్కరికి అందేలా చేయాలి. లేదంటే రైతుల తరుఫున బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.

## గుండ్ల సింగారంలో ఉద్రిక్తత.. 360 గుడిసెల తొలగింపు

హన్మకొండ,హనుమకొండ గుండ్ల సింగారంలో లిక్కర్ ప్లాంట్ సమీపంలో సర్వే నంబర్ 174లో ఐదేళ్లుగా సుమారు 360 కుటుంబాలు నివసిస్తున్నాయి. శనివారం తెల్లవారుజామున 5 గంటలకు జేసీబీ లతో గుడిసెలను అధికారులు నేలమట్టం చేసారు. ఆధార్, ఓటర్, రేషన్ కార్డులు పొంది ఇక్కడే జీవిస్తున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేసారు. నిరసన తెలిపిన సుమారు 30 మందిని పోలీసులు కేయూ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం

### హైదరాబాద్‌లో ఓంంఅఎఊఔ 2026 ప్రారంభం: కోక్లియర్ ఇంప్లాంట్‌పై మేధోమథనం

హైదరాబాద్‌లో జూన్ 20, 21 తేదీల్లో 'ఓంంఅఎఊఔ 2026' జూబ్లీహిల్స్ మా ఇంటి హాస్పిటల్ లో ఈ సదస్సును ప్రారంభించారు. ఓమోఊ, మా ఈఎన్‌టీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో, ంజఏఔమోఊఆ సహకారంతో "ఫ్రమ్ సైన్స్ టూ క్లినికల్ ప్రాక్టీస్" థీమ్‌తో ఈ సదస్సు జరుగుతోంది. ఖీఅఎ గుర్తింపు పొందిన ఈ కార్యక్రమంలో 150 మంది ఈఎన్‌టీ వైద్యులు, ఆడియాలజిస్టులు పాల్గొన్నారు. వినికిడి లోపమున్న చిన్నారుల్లో మాట్లాడే సామర్థ్యం పెంపు, అత్యాధునిక కోక్లియర్ ఇంప్లాంట్ టెక్నాలజీలు, క్లినికల్ సవాళ్లపై నిపుణులు చర్చించారని ఓమోఊ చైర్మన్ జి. సునీత కుమార్ తెలిపారు. 2004 నుంచి 750+ విజయవంతమైన ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు చేసిన మా ఈఎన్‌టీ హాస్పిటల్స్, ఆడిటరీ-వెర్బల్ థెరపీతో చిన్నారులను ఇంజనీర్లు, కార్పొరేట్ ఉద్యోగులుగా తీర్చిదిద్దిందని ఆమె పేర్కొన్నారు. ఇంప్లాంట్ అర్హత, శస్త్రచికిత్స విధానాలు, మ్యాపింగ్‌పై రెండు రోజుల పాటు ప్యానెల్ చర్చలు జరగనున్నాయి. ఆధారాధారిత వైద్య సేవలతో రోగులకు మెరుగైన ఫలితాలు అందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## మాజీ సైనికుడి భూమిని అక్రమించారు

### దగ్గుబాటి సురేష్ బాబుపై ఆరోపణ

హైదరాబాద్,శేర్లింగంపల్లి,ఖానామెట్లోని తమ 5 ఎకరాల ప్రైమ్ ల్యాండ్ ని కబ్జా చేశారని దగ్గుబాటి సురేష్ బాబు, దగ్గుపాటి రామానాయుడు, దగ్గుపాటి వెంకటేష్,దగ్గుపాటి లక్ష్మీ,లక్ష్మి లపై బాధితులు ఆరోపణులే చేసారు. తమ భూమి హద్దులతో కలిసి ఉన్న 21 ఎకరాల స్థలంతో పాటు అపర్ణ కన్స్ట్రక్షన్ కంపెనీ తమ 5 ఎకరాల ప్రైమ్ ల్యాండ్ ను సదరు దగ్గుపాటి కుటుంబంతో కలిసి కబ్జా చేసింది అంటూ ఆరోపించారు. ఖానామెట లో సర్వే నెంబర్ 49/1 లో 5 ఎకరాల భూమి ఉంది.. 1994 లో ఎక్స్ సర్వీస్ మెన్ కోటాలో షేక్ అహ్మద్ కు ఈ 5 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది.. ఈ స్థలాన్ని దగ్గుబాటి సురేష్ బాబు కబ్జా చేశారు. పక్కనే ఉన్న తన 21 తన ఎకరాల స్థలంతో పాటు మా 5 ఎకరాల స్థలాన్ని కబ్జా పెట్టి.. ఓ రియల్ ఎస్టేట్ సంస్థ కి డెవలప్మెంట్ కి ఇచ్చారు. అడిగితే.. అపర్ణ కన్స్ట్రక్షన్ కంపెనీ సెక్యూరిటీ అని చెప్తున్నారు. మా స్థలంలోకి మమ్మల్ని రానివ్వడం లేదు. కోర్టు పరిధిలో ఉన్నప్పుడు ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దు అయినా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. మాదాపూర్ పోలీసులకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశాం.. మాపై బెదిరింపులకు పాల్పడుతున్నారు.

## మెహదీపట్నం డిపోలో టీజేఎంయూలో భారీ చేరికలు

హైదరాబాద్‌లోని మెహదీపట్నం డిపోలో తెలంగాణ జర్నీ మెన్ యూనియన్ (ఏఓజ)లో భారీ సంఖ్యలో కార్మికులు చేరారు. టీఎంయూ, ఎంప్లాయిస్ యూనియన్‌తో పాటు పలు ఇతర యూనియన్లకు చెందిన ఉద్యోగులు స్వచ్ఛందంగా టీజేఎంయూలో చేరి సంఘానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కొత్తగా చేరిన సభ్యులకు స్వాగతం పలికి సంఘం లక్ష్యాలు, కార్యక్రమాల గురించి వివరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణ, సంక్షేమ చర్యల కోసం టీజేఎంయూ నిరంతరం పోరాటం చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడడంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తోందనే నమ్మకంతోనే పలువురు ఉద్యోగులు టీజేఎంయూలో చేరారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, కార్మికుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. మెహదీపట్నం డిపోలో జరిగిన ఈ భారీ చేరికలు టీజేఎంయూ బలోపేతానికి నిదర్శనమని, భవిష్యత్తులో మరింత మంది కార్మికులు సంఘంలో చేరే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని వారు పిలుపునిచ్చారు.

## జూబ్లీహిల్స్‌లో బంగారు ఆభరణాల చోరీ.. నలుగురు ఉద్యోగులపై కేసు

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రముఖ జ్యువెలరీ షోరూంలో బంగారు ఆభరణాల చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. షోరూం యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు నలుగురు ఉద్యోగులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట రోడ్డులోని విస్లింగ్ వుడ్స్ అపార్ట్‌మెంట్‌కు చెందిన దోసపాటి కార్తీక్ (39), జూబ్లీహిల్స్‌లోని ఎస్‌కేటీ గోల్డ్ అండ్ డైమండ్స్ (మాజీ విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్) షోరూం యజమాని. షోరూంలో స్టాక్ వెరిఫికేషన్ నిర్వహించగా, మరమ్మతుల కోసం ఉంచిన బంగారు ఆభరణాల్లో 8.2 గ్రాముల బంగారం కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. అనంతరం జూన్ 10న కస్టమర్‌కు చెందిన నమూనా బంగారు గొలుసుతో పాటు మరో రెండు బంగారు వస్తువులు కూడా మాయమైనట్లు తేలింది. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా అనుమానాస్పద కదలికలు కనిపించడంతో ఉద్యోగులపై అనుమానం వ్యక్తమైంది. గత ఏడాది జూలై 13న కూడా 38.020 గ్రాముల బంగారు గొలుసు షోరూం నుంచి కనిపించకుండా పోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఆ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ తొలగించబడినట్లు తెలిపారు. మొత్తం 76.385 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని, వాటి విలువ సుమారు రూ.1.52 లక్షలుగా ఉంటుందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. షోరూం ఉద్యోగులు శివకుమార్ భూక్యా, చలపతిరావు, ప్రకాష్, గోవర్ధన్ కలిసి ఈ చోరీలకు పాల్పడి ఉంటారని అనుమానిస్తూ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు న్యాయ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రైవేటు బస్సు సీజ్


### ప్రయాణికులకు తిప్పలు

హైదరాబాద్,ఖైరతాబాద్ ఆర్టీఏ అధికారుల నిర్వాకం ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు దారి తీసింది. శుక్రవారం రాత్రి రాత్రి హైదరాబాద్ నుండి రాజస్థాన్ వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఆర్టీఏ అధికారులు సీజ్ చేసారు. సీజ్ చేసిన సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు వున్నారు. సీజ్ చేసిన బస్సుతోపాటు ప్రయాణికులను కూడా ఆర్టీఏ ఖైరతాబాద్కు తీసుకువచ్చారు. వారికి ప్రత్యామ్నాయ బస్సు ఏర్పాటు చేయటంలో ఆర్టీఏ అధికారుల విఫలం అయ్యారు. రాత్రంతా సీజ్ చేసిన బస్సులోనే 50 మంది ప్రయాణికులు వుండిపోయారు. తినడానికి తిండి లేక, వాష్రూమ్స్ కి కూడా లేక తీవ్ర ఇబ్బంది పడి అవస్థలు ప్యాసింజర్లు ఎదురుకున్నారు. 10 గంటలుగా ఖైరతాబాద్ ఆర్టీఏ లోనే ట్రావెల్స్ బస్సు వుండిపోయింది. ప్రయాణికులు అధికారులతో వాగ్వాదానికి దిగారు.

## చార్మినార్‌లో అనుమతి లేని ఫాస్ట్ ఫుడ్ గోదాముపై దాడి చేసిన హెచ్-ఫాస్ట్ బృందం

### కల్తీ ఆహార పదార్థాలు స్వాధీనం

హైదరాబాద్,ఆహార కల్తీ మరియు అసురక్షిత ఆహార పద్ధతులపై నిరంతర నిఘాలో భాగంగా, హెచ్-ఫాస్ట్ హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్ బృందం, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తో కలిసి చార్మినార్‌లోని హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న ఒక ఫాస్ట్ ఫుడ్ గోదాముపై ఆకస్మిక దాడి నిర్వహించింది. నమ్మకమైన సమాచారం మేరకు, ఈ బృందం చార్మినార్‌లోని పంచ్ మొహల్లా, న్యూ లాడ్ బజార్‌లో ఉన్న మెసర్స్ అల్ అక్బర్ ఫాస్ట్ ఫుడ్ అండ్ గోడౌన్ ప్రాంగణాన్ని తనిఖీ చేసింది. ఈ తనిఖీలో, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే విధంగా అత్యంత అపరిశుభ్రమైన మరియు ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఆహార పదార్థాలను తయారు చేయడం మరియు నిల్వ చేయడం జరుగుతున్నట్లు గుర్తించారు. నిర్బంధ ఎఫ్ ఎస్ ఏఎన్ ఎల్ లైసెన్స్ లేకుండా నిర్వహించడం. నిషేధించబడిన-కృత్రిమ ఆహార రంగులను ఎంఎస్ కె లయన్ గ్రీన్ మరియు రాస్ప్బెర్రీ రెడ్, ఉపయోగించడం. పాడైపోయిన మరియు ప్రమాదకరమైన వంట నూనెను పదే పదే ఉపయోగించడం. నీటి విశ్లేషణ ధృవీకరణ మరియు నాణ్యత నియంత్రణ చర్యలు లేకపోవడం. విపరీతమైన అపరిశుభ్ర వాతావరణం, కీటకాల నియంత్రణ. స్వాధీనం చేసుకున్న వివరాలు:సుమారు 110 కిలోల తయారు చేసిన ఫ్రైడ్ చికెన్6 టిన్నుల వంట నూనె ఒక్కొక్కటి 15 లీటర్లు,కృత్రిమ




రసాయన ఆహార రంగులు ఈ అక్రమ కార్యకలాపాలను నిర్వహిస్తున్న ఇద్దరు బాధ్యులను అదుపులోకి తీసుకున్నారు. అసురక్షిత ఆహార పద్ధతులపై అధికారులకు ఫిర్యాదు చేయండి. ఫిర్యాదుల కొరకు టోల్-ఫ్రీ నంబర్: 8712661212 ను సంప్రదించండి. ఆహార భద్రత మరియు ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో అవసరం.

## రియల్ ఎస్టేట్ లోఅవినీతి సొమ్ముతో కొంటున్న ఆనకొండలు

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)దేశంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న మెట్రో నగరాల్లో ఒకటైన హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్, ముఖ్యంగా లగ్జరీ హౌసింగ్ విభాగం ప్రస్తుతం విస్మయపరిచే స్థాయి ధరలతో దూసుకుపోతోంది. గచ్చిబౌలి, మాధాపూర్, కోకాపేట, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో రూ. 10 కోట్ల నుండి రూ. 50 కోట్ల విలువైన విల్లాలు, సూపర్ లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు హాట్ కేకుల్లా అమ్ముడవుతుండటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అయితే, ఈ అసాధారణ వృద్ధి వెనుక అసలు కొనుగోలుదారులు ఎవరు? అంత మొత్తం ఎక్కడి నుండి వస్తోంది? అనే అంశంపై ఆర్థిక, రాజకీయ వర్గాల్లో ఒక లోతైన చర్చ నడుస్తోంది. ఈ మార్కెట్‌ను నడిపిస్తున్నది కేవలం ప్రవాస భారతీయులు , నిజాయితీ గల వ్యాపారవేత్తలు మాత్రమే కాదని.. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి సొమ్ము నిక్షిప్తమై ఉందని ఇటీవల ఏసీబీ దాడుల్లో దొరుకుతున్న ఆస్తుల వివరాలు వెల్లడిస్తున్నాయి. పక్కా బిజినెస్ మైండ్ ఉన్న ఏ నిజమైన వ్యాపారవేత్త కూడా యాభై కోట్ల రూపాయల భారీ నగదును తెచ్చి ఒకే ఒక లగ్జరీ ఇల్లు లేదా అపార్ట్‌మెంట్‌పై గుడ్డిగా పెట్టుబడి పెట్టడు. ఎందుకంటే, అంత పెద్ద మొత్తాన్ని తమ సొంత వ్యాపారాల్లోనో, స్టార్టప్‌లలోనో లేదా గ్లోబల్ ఈక్విటీ మార్కెట్లలోనో మళ్లిస్తే వచ్చే రాబడి చాలా రెట్లు ఎక్కువగా ఉంటుంది. వ్యాపారులు తమ నివాసం కోసం ఒక సారే లగ్జరీ ఇల్లు కొంటారు కానీ.. కేవలం నెలకు కొన్ని లక్షల రూపాయల అద్దె కోసం రూ. 20 కోట్ల నుండి రూ. 50 కోట్లు బ్లాక్ చేయరు. లగ్జరీ నివాస రంగంలో వార్షిక అద్దె రాబడి కేవలం 2 నుండి 3 శాతానికి మించి ఉండదు. ఇంత తక్కువ రాబడికి ఆశపడి ఏ అచ్చమైన వ్యాపారీ కోట్ల కొద్దీ సత్సంపాదనను ఇక్కడ స్తంభింపజేయడు. హైదరాబాద్ లగ్జరీ రియల్ మార్కెట్‌లో ఊహాజనితంగా పెరుగుతున్న ధరలకు ప్రధాన కారణం అవినీతి సొమ్ము , లెక్కల్లోకి రాని బ్లాక్ మనీ . పన్నుల పరిధిలోకి రాని నల్లధనాన్ని, అవినీతి ద్వారా ఆర్జించిన సొమ్మును సురక్షితంగా దాచుకోవడానికి బడా బాబులు, కొందరు రాజకీయ నేతలు, బ్యూరోక్రాట్లు రియల్ ఎస్టేట్ రంగాన్ని ఒక సేఫ్ హెవెన్ లా వాడుకుంటున్నారు. బినామీల పేరిట, వివిధ అక్రమ మార్గాల ద్వారా ఈ నిధులు లగ్జరీ ప్రాజెక్టుల్లోకి ప్రవహిస్తున్నాయి. ఈ తరహా కృత్రిమ డిమాండ్ ల్లే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఇళ్లు దొరకని పరిస్థితి ఏర్పడుతోంది. ఒకవేళ ఈ అవినీతి సొమ్ము ప్రవాహం గనుక ఆగిపోతే.. రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒక్కసారిగా స్థిరపడి పూర్తిగా క్లీన్ అయ్యే అవకాశం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు , దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ ఐటీ కారిడార్ చుట్టుపక్కల రూ. 10 కోట్లకు పైబడి జరుగుతున్న ప్రతి లగ్జరీ రియల్ ఎస్టేట్ లావాదేవీని, కొనుగోలుదారుల పూర్తి వివరాలను దర్యాప్తు సంస్థలు సేకరించి క్రాస్-వెరిఫై చేయాలి. సదరు కొనుగోలుదారుల అధికారిక వార్షిక ఆదాయం ఎంత? వారు చెల్లిస్తున్న పన్నులకు, కొనుగోలు చేసిన ఆస్తి విలువకు పొంతన ఉందా? లేదా? అని క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తే అసలు నిజాలు, బినామీల గుట్టు రట్టవుతాయి. పారదర్శకమైన ఇటువంటి ఆడిటింగ్ వ్యవస్థను తీసుకువచ్చినప్పుడే, హైదరాబాద్ రియల్ రంగానికి పట్టిన అవినీతి చీడ వదిలి.. మార్కెట్ నిజమైన కొనుగోలుదారులకు అందుబాటులోకి వస్తుంది

## ఎన్ బీఐ వర్సెస్ ప్రభుత్వం

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)రాయదుర్గం భూముల విషయంలో ఎస్‌బీఐ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య వివాదం రోజురోజుకూ తీవ్రం అవుతోంది. ఆ భూమి తమదే అంటూ ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించగా.. ధర్మాసనం స్టే ఇచ్చింది. ఈ క్రమంలోనే ఎస్‌బీఐ తీరుపై రేవంత్ సర్కార్ తీవ్రంగా మండిపడింది. ఆ భూమిని తాము గతంలోనే కొన్నామని.. అందులో కొంత భాగం తమదేనని కోర్టును ఆశ్రయించింది. ఈ వివాదంతో ప్రభుత్వానికి ఎన్‌బీఐలో ఉన్న అకౌంట్లను ఇతర బ్యాంకులకు మార్చాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాయదుర్గం భూముల వేలం ధరతో మాత్రమే కాకుండా.. వివాదాలతోనూ ఇప్పుడు దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. వేలంలో ఎకరం ధర రూ.237 కోట్లు పలికి.. అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసిన ఈ భూములపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రంగంలోకి దిగింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ పరిధిలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయగా.. అది తమ భూమే అని పేర్కొంటూ.. తెలంగాణ హైకోర్టులో ఎస్‌బీఐ రిట్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. ఈ వేలం ప్రక్రియపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ).. ఇటీవల గత నెల 28వ తేదీన రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లోని అత్యంత విలువైన 11.38 ఎకరాల భూమిని వేలం వేయగా.. రూ.2,529 కోట్లు రాష్ట్ర ఖజానాకు చేరాయి. అయితే అందులో 5.09 ఎకరాలు తమ భూమి ఉందంటూ ఇప్పుడు ఎస్‌బీఐ పేర్కొంటోంది. 2010లోనే ఆ భూమిని రూ.13.33 కోట్లకు తాము కొనుగోలు చేశామని ఎస్‌బీఐ వాదిస్తోంది. ఈ భూములను వేలంలో గౌరా వెంచర్స్ అనే సంస్థ ఎకరం భూమిని రూ.237 కోట్ల చొప్పున దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే ఎస్‌బీఐ వైఖరిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీరియస్ అయింది. రాయదుర్గం భూముల వేలంలో నిబంధనలు ఉల్లంఘించింది ఎస్‌బీఐ అని ఆరోపిస్తోంది. ఈ భూముల వేలంపై ఎస్‌బీఐ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య తలెత్తిన వివాదం తీవ్ర పరిణామాలకు దారితీసేలా కనిపిస్తోంది. ఎస్‌బీఐతో రాష్ట్ర ప్రభుత్వానికి ముడిపడి ఉన్న ఆర్థిక సంబంధాలపై పునఃసమీక్ష చేయాలలని రేవంత్ సర్కార్ యోచిస్తోంది. ఎస్‌బీఓలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న డిపాజిట్లు, అకౌంట్ల వివరాల సేకరణ, ప్రభుత్వ అకౌంట్లను వేరే బ్యాంకులకు మార్చే అంశాలపై ప్రభుత్వం పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఎస్‌బీఐకి భారీ షాక్ తగలనుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఎస్‌బీఐ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. టీజీఐఐసీ నిర్వహించిన భూముల వేలం ప్రక్రియపై 3 వారాల పాటు స్టే విధిస్తూ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ వివాదం వెనుక సుదీర్ఘ చరిత్ర ఉంది. గతంలో 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లో గల 5 ఎకరాలను అప్పటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఎస్‌బీహెచ్)కు కేటాయించింది. ఆ తర్వాత ఎస్‌బీహెచ్ కాస్తా ఎస్బీఐలో విలీనమైంది. ఆ భూమిని ఆఫీస్ కాంప్లెక్స్, ఐటీ భవనాల కోసం కేటాయించినప్పుడు.. బ్యాంక్ యాజమాన్యం అప్పట్లోనే రూ.13.33 కోట్లు, ఇతర ఫీజులను ఏపీఐఐసీకి అధికారికంగా చెల్లించింది. దీనికి 2011లోనే ఇరుపక్షాల మధ్య సేల్ అగ్రిమెంట్ కూడా పూర్తి అయింది. ఆ స్థలంలో ఒక ఎస్‌బీఐ బ్రాంచ్‌తోపాటు మూడు ఏటీఎంలను కూడా నిర్మించింది.

## అద్దెలు భరించేది ఎలా...

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)హైదరాబాద్ నగరంలో ఇండ్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోతుండడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ముఖ్యంగా వెస్ట్ హైదరాబాద్‌లోని ఐటీ హబ్‌ను నమ్ముకుని జీవిస్తున్న చిరు వ్యాపారులు, ఉద్యోగులు అద్దెల భారాన్ని తట్టుకోలేకపోతున్నారు. కరోనాకు ముందుతో పోలిస్తే ప్రస్తుతం అద్దెలు రెట్టింపు అయ్యాయి. గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాల్లో ప్రస్తుతం 2ఃఊఐ ఫ్లాట్ అద్దె రూ.




25 వేల నుండి రూ. 45 వేల వరకు పలుకుతుండగా, సింగిల్ బెడ్రూమ్ ఇల్లు కూడా రూ. 15 వేలు చెల్లిస్తేనే దొరికే పరిస్థితి ఏర్పడింది. జూనియర్ ఉద్యోగులు తమ జీతంలో 40 నుండి 45 శాతం వరకు కేవలం అద్దెలకే వెచ్చించాల్సి వస్తోంది. ఇటీవలి నివేదికల ప్రకారం ఐటీ కారిడార్‌లో సగటు అద్దెలుగత ఏడాది కంటే 10% నుండి 15% వరకు పెరిగాయి. కోకాపేట్, ఖాజాగూడ ప్రాంతాల్లో లగ్జరీ ఇళ్లకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో అక్కడ ఇళ్ల 'వేకెన్సీ రేట్' 2 శాతం కంటే తక్కువగా ఉంది. ఐటీ హబ్‌లోనే కాకుండా మెహిదీపట్నం, అత్తాపూర్, బంజారాహిల్స్, సికింద్రాబాద్ వంటి ప్రధాన ప్రాంతాలతో పాటు, మెట్రో ఫేజ్ 2 పనుల వల్ల ఉప్పల్, ఎల్బీనగర్ వంటి బడ్జెట్ ఏరియాల్లోనూ కిరాయిలు భారీగా పెరుగుతున్నాయికేవలం అద్దె మాత్రమే కాకుండా అపార్ట్‌మెంట్లలో మెయింటెనెన్స్ చార్జీల పేరిట నెలకు రూ. 3 వేల నుండి రూ. 6 వేల వరకు వసూలు చేస్తుండటం మధ్యతరగతి నడ్డి విరుస్తోంది. దీనికి తోడు కరెంట్ బిల్లులు, జూన్ నెలలో వచ్చే స్కూల్ ఫీజుల భారం తోడవడంతో బతుకు బండి లాగడం కష్టంగా మారింది. అనరాక్ నివేదిక ప్రకారం ఇళ్ల కొనుగోలు ధరలు చదరపు అడుగుకు రూ. 9,456కు పెరగడం వల్ల కూడా యజమానులు అద్దెలను పెంచుతున్నారు. ఈ భారాన్ని భరించలేక చాలా కుటుంబాలు నగరాన్ని వదిలి ఓఆర్ఆర్ అవతలి ప్రాంతాలకు వలస వెళ్తున్నాయి.

## ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### మున్సిపల్ కమిషనర్ కు కార్మికుల వినతి పత్రం

**నరసరావుపేటలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన**

నరసరావుపేట, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శనివారం నరసరావుపేట మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా చేయడం జరిగినది. తదనంతరం నరసరావుపేట మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ పల్నాడు జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, పెరుగుతున్న జనాభా ప్రకారం మునిసిపాలిటీ విస్తరణలో భాగంగా అదనంగా కార్మికులను నియమించి పని భారం తగ్గించాలి మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య మాట్లాడుతూ, పిఆర్సి కమిటీ వేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కోరారు. ఈ ధర్నా ను ఉద్దేశించి పట్టణ సిపిఐ కార్యదర్శి సత్యనారాయణ రాజు సంఘీభావం ప్రకటించి కార్మికులకు ఇవ్వవలసిన బెనిఫిట్స్ అన్ని ఇవ్వాలని వారి చేయి పోరాటాలకు, పార్టీ సంఘీభావంగా మద్దతుగా ఉంటుందని తెలియజేశారు. మున్సిపల్ యూనియన్ సెక్రటరీ చిరుగురి జక్రం మాట్లాడుతూ, కనీస వేతనం 36,000 ఇవ్వాలని, కార్మికులందరి కు కూడా ఐ.ఎస్.ఐ కార్డులు ఇవ్వాలని, కార్మికులందరికీ గ్రాడ్యుటి అమలు చేయాలని కోరారు. సమస్యలు అధికారులు ప్రభుత్వం అమలు చేయని ఎడల ఈనెల 22వ తారీఖున స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు, 24 వ తారీఖున చలో కలెక్టరేట్, అప్పటికి సమస్యలు పరిష్కారం కాని పక్షాన జులై 7 ఛలో విజయవాడ భారీ ప్రదర్శన ధర్నా నిర్వహించాలని రాష్ట్ర నాయకత్వం పిలుపు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ దీనమ్మ, జాయింట్ సెక్రెటరీ డేవిడ్, వినుకొండ కొండమ్మ, దయామణి, కొండ్రు శీను, బోదాల యేసు, గల్లిపోగు శివ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్లు బంద్

### సర్వర్ నిర్వహణ పనులు?

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)ఇళ్లు, స్థలాలు కొనుగోలు చేసే వారితో పాట రిజిస్ట్రేషన్ పనుల కోసం ఎదురుచూస్తున్న సాధారణ ప్రజలకు రాష్ట్ర స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఒక ముఖ్యమైన సమాచారాన్ని అందించింది. శాఖకు సంబంధించిన ప్రధాన వెబ్‌సైట్‌తో పాటు దానికి అనుబంధంగా పనిచేసే అన్ని ఆన్‌లైన్ సేవలు ఈ నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని వెల్లడించింది. సర్వర్ల ఆధునీకీకరణ, షెడ్యూల్ చేసిన సాంకేతిక నిర్వహణ పనుల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. రిజిస్ట్రేషన్ల శాఖలో దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ స్థాయి సర్వర్ నిర్వహణ పనులను అధికారులు చేపట్టనున్నారు. ఈ పనుల ద్వారా శాఖకు సంబంధించిన ఆన్‌లైన్ సర్వర్ వ్యవస్థలు భవిష్యత్తులో మరింత సజావుగా, ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా పనిచేస్తాయి. అంతేకాకుండా వినియోగదారుల డేటా భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడం?. ప్రజలకు అందించే సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం కోసం ఈ తాత్కాలిక సాంకేతిక విరామం తప్పనిసరి అయిందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు. ఈ మూడు రోజుల విరామం వల్ల ప్రజలకు పెద్దగా ఇబ్బందులు కలగకుండా అధికారులు ఈ షెడ్యూల్‌ను రూపొందించారు. జూన్ 26వ తేదీన మొహర్రం పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉంది. జూన్ 28వ తేదీన ఆదివారం రావడం వల్ల ఆ రోజు కూడా ప్రభుత్వ అధికారిక సెలవు దినమే అవుతుంది. ఈ రెండు సెలవుల మధ్యలో ఉన్న జూన్ 27వ తేదీన ఒక్కరోజు మాత్రమే ప్రభుత్వ పనిదినంగా ఉంటుంది. ఫలితంగా కేవలం ఒకే ఒక్క వర్కింగ్ డే రోజున మాత్రమే రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం కలుగుతుందని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సాధారణ ప్రజలకు కలిగే అసౌకర్యాన్ని వీలైనంత తగ్గించాలనే ఉద్దేశంతోనే ఈ మూడు రోజుల సమయాన్ని ఎంచుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో భూములు, ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేసుకోవాలనుకునే ప్రజలు ఈ మూడు రోజుల విరామాన్ని గమనించాలని అధికారులు సూచించారు. తమ రిజిస్ట్రేషన్ సంబంధిత పనులను, స్లాట్ బుకింగ్స్‌ను ముందస్తుగానే ప్రణాళిక చేసుకోవాలని పేర్కొన్నారు. జూన్ 29వ తేదీ సోమవారం ఉదయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ఎప్పటిలాగే యథావిధిగా పునఃప్రారంభమవుతాయి. శాఖను సాంకేతికంగా మరింత బలోపేతం చేసేందుకు చేపడుతున్న ఈ నిర్వహణ పనులకు ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు, రియల్టర్లు పూర్తిగా సహకరించాలని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు కోరారు.

## భారీగా తగ్గిన రిజిస్ట్రేషన్లు

కరీంనగర్, జూన్ 20, (న్యూస్ పల్స్)తెలంగాణ ప్రభుత్వం జూన్ 5 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన భూముల మార్కెట్ విలువల సవరణ ప్రభావం ద్వితీయ శ్రేణి నగరాలపై తీవ్రంగా పడింది. రాజధాని హైదరాబాద్ వెలుపల రియల్ ఎస్టేట్ రంగానికి ప్రధాన కేంద్రాలుగా ఉన్న ఖమ్మం, వరంగల్, కరీంనగర్ వంటి నగరాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రస్తుతం జనాలు లేక వెలవెలబోతున్నాయి. గతంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిన ఓపెన్ ప్లాట్లు, విల్లాలు, అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లు.. ఈ ఆకస్మిక ఫీజుల పెంపుతో ఒక్కసారిగా చల్లబడ్డాయి. క్షేత్రస్థాయిలో పెరిగిన ధరల భారాన్ని భరించలేక అటు కొనుగోలుదారులు, ఇటు వెంచర్ల నిర్వాహకులు రిజిస్ట్రేషన్లకు దూరంగా ఉంటున్నారు. గత ఆరేడేళ్ల కాలంలో ఈ నగరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం భారీ ఎత్తున ఊపందుకుంది. ప్రతి రోజూ వందలాది డాక్యుమెంట్లు, కొత్త వెంచర్ల రిజిస్ట్రేషన్లతో స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖకు కాసుల వర్షం కురిసేది. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ విలువను ఒకేసారి భారీగా పెంచడంతో సీన్ పూర్తిగా రివర్స్ అయింది. రిజిస్ట్రేషన్ల శాతం మారకపోయినా.. భూమి ప్రాథమిక ప్రభుత్వ ధర ను పెంచేయడం వల్ల డాక్యుమెంట్‌కు చెల్లించాల్సిన అసలు రుసుము కొండెక్కి కూర్చుంది. దీనివల్ల మధ్యతరగతి ప్రజలు తమ సొంతింటి కలలను తాత్కాలికంగా వాయిదా వేసుకుంటున్నారు. ఈ మార్కెట్ విలువ పెంపు ఏ స్థాయిలో ఉందో ఖమ్మం నగర పరిసరాల గణాంకాలను గమనిస్తే స్పష్టమవుతోంది. ఖమ్మం శివార్లలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న కొన్ని ప్రధాన లేఅవుట్లలో గతంలో [redacted]

# గ్రేటర్ లో ఎన్నికలకు జనసేన కసరత్తు

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)తెలంగాణలో పోటీ చేస్తామని ప్రకటించిన పవన్ కళ్యాణ్.. ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఇప్పటికే హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ఉండగా.. తాజాగా మరో కొత్త పార్టీ ఆఫీస్‌ను ప్రారంభించనున్నారు. తెలంగాణలో జనసేనను బలోపేతం చేయడంలో భాగంగా మణికొండలో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని నిర్మించారు. ఇక రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన బరిలో ఉంటామని ప్రకటించిన పవన్.. కసరత్తు మొదలుపెట్టారు.ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీ అధికార కూటమిలో భాగం కాగా.. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు. ఈ క్రమంలోనే ఇటీవలి కాలంలో తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జనసేన పార్టీ సభ నిర్వహణకు పోలీసులు, హైకోర్టు అనుమతులు ఇవ్వకపోవడం.. అధికార కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేయడంతో.. వాటన్నింటికీ సమాధానంగా.. తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని తేల్చి చెప్పిన పవన్ కళ్యాణ్.. ఏ పార్టీ కలిసి వచ్చినా, రాకపోయినా.. ఒంటరిగానైనా బరిలోకి దిగుతామని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే తెలంగాణలోనూ జనసేన పార్టీకి క్షేత్రస్థాయిలో బలం పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణపై జనసేన పార్టీ ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన సేన ప్రస్థానం కార్యక్రమంలో తెలంగాణ గురించి ప్రస్తావించడం.. హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస సంఘటనలతో.. పవన్ కళ్యాణ్ తెలంగాణపై దృష్టి పెట్టినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. దీంతో తెలంగాణ జనసేన నేతల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.ఇందులో భాగంగానే రాష్ట్రంలో జనసేన పార్టీని విస్తరించడంలో భాగంగా హైదరాబాద్ మణికొండలో కొత్తగా నిర్మించిన జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం పనిచేయనుంది. రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీని బలోపేతం చేయడంతోపాటు.. పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఈ కొత్త ఆఫీసును ప్రారంభించనున్నట్లు జనసేన వర్గాలు చెబుతున్నాయి.తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు తానే స్వయంగా రంగంలోకి దిగుతానని ఇప్పటికే పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే కొత్త ఆఫీస్ ప్రారంభోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్ ఏం మాట్లాడనున్నారు అనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇక ఇప్పటికే పవన్ కళ్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు, ఆయన పర్యటనలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తుండగా.. తాజాగా జనసేన పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం గురించి ఎలా స్పందిస్తారోననే ఉత్కంఠ నెలకొందిపక్కా




ప్లాన్ తోజనసేనాని: తెలంగాణ రాజకీయాల్లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల ప్రకంపనలు సృష్టించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు ఆయన తలపెట్టిన సభను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది. మరోవైపు కవితతో పాటు భారత రాష్ట్ర సమితి నేతలు సైతం టార్గెట్ చేసుకున్నారు. వారిలో ఒక రకమైన భయం కనిపించింది పవన్ కళ్యాణ్ ద్వారా. ఇప్పుడు అదే నిజం చేస్తున్నారు పవన్. తెలంగాణ రాజకీయాల వైపు తొంగి చూస్తున్నారు. అక్కడే ఉండి రాజకీయాలు చేయనున్నారు. హైదరాబాదులో పార్టీ తెలంగాణ కార్యాలయాన్ని అందుబాటులోకి తెస్తున్నారు. ఈరోజు హైదరాబాద్ ఐటీ కారిడార్ మణికొండలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కేంద్ర కార్యాలయాన్ని పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. ఇప్పటివరకు పొత్తు ద్వారా, సోషల్ మీడియా ద్వారా తెలంగాణలో ప్రాభవాన్ని చాటుకున్న జనసేన.. పార్టీ కార్యాలయాన్ని అందుబాటులోకి తేవడం ద్వారా తెలంగాణ గడ్డపై సరికొత్త రాజకీయ ప్రస్థానానికి.. అధికారికంగా శ్రీకారం చుట్టబోతుందన్నమాట. × తెలంగాణ నేతల్లో ఆ భయం.. తెలంగాణ రాజకీయ పార్టీల నేతలకు పవన్ కళ్యాణ్ విషయంలో ఒక ఆందోళన ఉంది.. ఏపీలో సైతం పవన్ కళ్యాణ్ చాలా సుదీర్ఘంగా పోరాడి శత శాతం విజయం సాధించారు. ఇక్కడ కూడా అటువంటి ప్రణాళిక రూపొందిస్తే తమకు ఇబ్బందులు తప్పవు అని భయపడుతున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినం నాడు హైదరాబాదులో ప్రెస్మీట్లో గట్టిగానే సంకేతాలు పంపారు పవన్. రాబోయే ఎన్నికల్లో జనసేన పూర్తిస్థాయిలో బరిలో దిగుతుందని.. ఇక్కడి క్యాడర్ క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామని అధికారికంగా ప్రకటించారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా.. ఇప్పుడు ఏకంగా పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తెలంగాణ రాజకీయాల్లో సీరియస్ గా దృష్టి పెట్టబోతున్నట్లు స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు. × ప్రజల వైఖరిలో మార్పు.. గతం కంటే తెలంగాణ ప్రజల వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. గతంలో ప్రత్యేక రాష్ట్ర సెంటిమెంట్ ఎక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం ప్రజలు అభివృద్ధికి, సమకాలిన అంశాలకు ఎక్కువగా ప్రాధాన్యమిస్తున్నారు. పైగా తెలంగాణలో ప్రస్తుతం రాజకీయ శూన్యత ఉంది. దానిని భర్తీ చేయడమే అజెండాగా జనసేన పని చేయనుంది. భారత రాష్ట్ర సమితి వరుస అపజయాలతో ఇబ్బంది పడుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల కొన్ని వర్గాల్లో అసంతృప్తి ఉంది. బిజెపి బలం పుంజుకున్నప్పటికీ నాయకత్వం సమస్య వెంటాడుతోంది. ఇటువంటి తరుణంలో ఏపీ మాదిరిగా తెలంగాణలో సైతం జనసేన ప్రత్యేక ఓటు బ్యాంకు కొల్లగొట్టాలని చూస్తోంది. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో సెటిలర్స్, ఉద్యోగులు ఉన్న ప్రాంతాల్లో జనసేన బలం పెంచుకోవాలని భావిస్తోంది. యువతతో పాటు విద్యార్థుల ఓట్లపై గురిపెడుతోంది. × సమయం కేటాయింపు.. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉన్నారు. కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తున్నారు. అయితే హైదరాబాదులో నివాసం ఉన్న దృష్ట్యా అక్కడి నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. అందుకే వారంలో ఒకరోజు తెలంగాణ కార్యకలాపాలకు కేటాయించే అవకాశం ఉంది. వారాంతంలో షెడ్యూల్ తెలంగాణ కార్యాలయానికి కేటాయిస్తారని సమాచారం. రాబోయే రోజుల్లో తెలంగాణలో ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా జనసేన మారే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. చూడాలి

## అన్నదాతలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీజేపీ నిరసన




నార్నూర్ : అన్నదాతలను కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా మోసం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు బిక్షపతి అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు.వానకాలం సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు రైతు భరోసా పెట్టుబడి సహాయాన్ని అందించకపోవడంతో రైతులు విత్తనాలు, ఎరువులు అప్పులు చేసి కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. యాసంగి సాగులో కూడా రెండు ఎకరాల వరకే రైతు భరోసా అందించి మిగతా రైతులకు మొండి చేయి చూపించారన్నారు. ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవి దాస్, రాజు, శ్రీకాంత్, రవి తదితరులు ఉన్నారు.

## ప్రతీ రైతు పరిస్థితి ఇదే.. పాండురంగ్ కుటుంబానికి ధైర్యం చెప్పాలని కేసీఆర్ మమ్మల్ని పంపారు : కేటీఆర్



ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంట కొనకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న రైతు నుగూరే పాండురంగ్ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. పాండురంగ్ కుటుంబానికి కనీసం రుణమాఫీ కాలేదు, రైతుబంధు కూడా పడటం లేదని.. రాష్ట్రంలో ఉన్న ప్రతీ రైతు పరిస్థితి ఇదేనన్నారు.రైతు పాండురంగ్ కుటుంబానికి ధైర్యం చెప్పడానికి నాతోపాటు మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, రాథోడ్, జిల్లా ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇక్కడికి పంపించారన్నారు. రైతు ఫొటో, వార్త చూసి కేసీఆర్ చలించిపోయి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పాలన్నారు. వాళ్లకు ఏం ధైర్యం చెప్పాలని అడిగితే రెండేళ్లు ధైర్యంగా బతకండి.. రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ వస్తడు. మళ్లా మిమ్మల్ని అందరినీ కండ్లల్ల పెట్టుకొని చూసుకుంటడని భరోసా ఇవ్వాలన్నాని చెప్పారు.దయచేసి ధైర్యంగా ఉండండి.. ధైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఆగం చేయొద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. చనిపోయిన ప్రతీ రైతు కుటుంబానికి పాండురంగ్ కుటుంబంతో సహా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలుంటే వారికి ప్రత్యేకంగా ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఎందుకంటే నువ్వు ధాన్యం కొనక లంచం సిస్టమ్ పెట్టి క్వింటాల్‌కు రూ.50 అని పెట్టి లారీ ఎక్కించేందుకు లంచం, దించేందుకు లంచం.. సంచులు, సుతీలు, బార్‌దాన్ ఏదీ ఇయ్యవ్.. ఆఖరికి ఎండాకాలంలో మార్కెట్ యార్డ్‌లలో మంచినీళ్లు కూడా ఇయ్యవని మండిపడ్డారు.రైతుల గోస పుచ్చుకునే ఖచ్చితంగా అవి ప్రభుత్వం చేయించిన హత్యలేనన్నారు. నువ్వు చేయించిన హత్యలే రేవంత్ రెడ్డి అందుకే ఆ కుటుంబానికి ఆదుకునే బాధ్యత, అండగా నిలవాల్సిన బాధ్యతరాష్ట్ర ప్రభుత్వం మీదనే ఉందన్నారు.


## 'ధాన్యం కొనుగోళ్లపై క్యాబినెట్ తీర్మానాన్ని ఖండిస్తున్నాం'



తుంగతుర్తి, జూన్ 20 : ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వానకాలం పంటలపై రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ తుంగతుర్తి మండల మాజీ అధ్యక్షుడు సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వానాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.యూరియా పంపిణీలో యాప్ విధానం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్ మండల నాయకులు గోపగాని రమేశ్. తడకమళ్ల రవికుమార్, మల్లేపక రాములు, గడ్డం సోమేశ్, బానోతు పూర్ణ నాయక్, గునిగంటి యాదగిరి, మల్యాల రాములు, సర్పంచ్ మనోజ్, గోపగాని వెంకన్న, కొండగడుపుల వెంకటేష్, నల్లబెల్లి వెంకటేష్, కొండగడుపుల శ్రీకాంత్, తడకమళ్ల మధు, బొజ్జ సాయికిరణ్ పాల్గొన్నారు.

## ట్రంప్ మాట లెక్కచేయని నెతన్యాహు.. లెబనాన్‌పై మళ్లీ ఇజ్రాయెల్ దాడులు.. ఐదుగురు మృతి

పశ్చిమాసియాలో యుద్ధాన్ని నివారించి ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి అమెరికా సిద్ధమవుతుంటే.. ఈ ప్రయత్నాలకు ఇజ్రాయెల్ గండికొడుతోంది. లెబనాన్‌పై వరుసగా దాడులు చేస్తోంది. శనివారం కూడా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసింది. దక్షిణ లెబనాన్‌పై ఈ రోజు ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఐదుగురు మరణించారు. హెజ్బొల్లా, ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని అమెరికా ప్రకటించిన కొన్ని గంటల వ్యవధిలోనే.. ఇజ్రాయెల్ దాడికి దిగడం విశేషం.ఈ దాడిపై లెబనాన్ మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. దక్షిణ లెబనాన్‌లోని నబాతే జిల్లాలోని అనేక ప్రదేశాలపై ఇజ్రాయెల్ డ్రోన్ దాడులు చేసింది. ఈ దాడుల్లో అనేక ఇండ్లు, బిల్డింగులు ధ్వంసమయ్యాయి. ఐదుగురు మరణించారు. ఫిరంగి దాడులు కూడా జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. కొద్ది రోజులుగా వరుసగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. అంతకుముందు శుక్రవారం జరిపిన దాడుల్లో కూడా 16 మంది మరణించారు.



అనేకమంది గాయపడగా, పలువురు కూలిన బిల్డింగులు, ఇండ్ల శిథిలాల కింద చిక్కుకుపోయారు. అయితే, ఇజ్రాయెల్ దాడులపై అమెరికా ఆగ్రహంగా ఉంది. ఒకపక్క ఇరాన్‌తో అమెరికా శాంతి ఒప్పందం కుదుర్చుకుని, యుద్ధాన్ని ముగించాలని భావిస్తుంటే.. ఇజ్రాయెల్ మాత్రం ఇరాన్ మిత్రదేశమైన లెబనాన్‌పై దాడులు చేస్తోంది. అక్కడ ఇరాన్ మద్దతుతో నడుస్తున్న హెజ్బొల్లా ఉగ్రవాద శిబిరాల్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడి చేస్తోంది.ఈ దాడుల్ని ఇరాన్ ఖండిస్తోంది. ఇజ్రాయెల్

## వర్షాకాల సవాళ్లను ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధం : నల్లగొండ మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర

### 24 గంటల కంట్రోల్ రూమ్
### టౌన్-I, టౌన్-2 ప్రత్యేక రెస్క్యూ బృందాలతో ప్రజలకు భరోసా
### అత్యవసర సమస్యలపై తక్షణ స్పందన


నల్లగొండ, జూన్ 20 : రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, నీటి నిల్వలు, డ్రైనేజీలు పొంగిపొర్లడం, చెట్లు కూలిపోవడం, రోడ్లు దెబ్బతినడం, తాగునీటి సరఫరా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. మేయర్ ఆదేశాలు, మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర ప్రత్యక్ష పర్యవేక్షణలో నగర వ్యాప్తంగా



ప్రత్యేక మాన్‌సూన్ సన్నద్ధత చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజల భద్రత, ఆస్తుల రక్షణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయ చర్యల కోసం 24 గంటల మాన్‌సూన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు నగరాన్ని టౌన్-1, టౌన్-2 ప్రాంతాలుగా విభజించి ప్రత్యేక రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేశారు.కమిషనర్ బి.శరత్ చంద్ర ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ బృందాలలో వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, వాటర్ సప్లయ్ సిబ్బంది, ఎలక్ట్రీషియన్ సిబ్బంది, హరితహారం బృందాలు, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది సహా 150 మందికి పైగా సిబ్బంది పాల్గొంటున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించేందుకు ఈ బృందాలు 24 గంటలూ సిద్ధంగా ఉండనున్నాయి.కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ : 08682 ? 220100ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వెంటనే సంబంధిత బృందాలకు చేరవేసి సమస్యలను పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్‌లో మూడు షిఫ్టుల్లో సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.వర్షపు నీరు ఎటువంటి అవరోధం లేకుండా ప్రవహించేలా నగరంలోని ప్రధాన డ్రైన్లు, వర్షపు నీటి కాలువలు, కల్వర్టులు మరియు లోతట్టు ప్రాంతాలలో విస్తృత స్థాయిలో డీసిల్టింగ్ పనులు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు.డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను నివారించేందుకు నగరంలోని అన్ని డివిజన్లలో ప్రతిరోజూ ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రేయింగ్, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.? భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం కాకపోతే ఇళ్ల నుండి బయటకు రావద్దని కమిషనర్ బి.శరత్ చంద్ర సూచించారు.? అలాగే ప్రజలు ఇంటి చెత్తను డ్రైనేజీలు, కాలువలు అలాగే రోడ్లపై వేయకుండా ప్రతిరోజూ వచ్చే మున్సిపల్ పారిశుధ్య వాహనాలకు మాత్రమే అందించాలని కోరారు.? డ్రైనేజీలలో చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి వరద పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.నగరంలో ఎక్కడైనా చెట్లు కూలిపోవడం, డ్రైనేజీలు మూసుకుపోవడం, నీటి నిల్వలు ఏర్పడడం, తాగునీటి సరఫరా సమస్యలు, వీధి దీపాల లోపాలు, రోడ్లు దెబ్బతినడం, ప్రమాదకర భవనాలు లేదా గోడలు కూలే పరిస్థితులు, ఇతర అత్యవసర సమస్యలు గమనించిన వెంటనే నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 247 కంట్రోల్ రూమ్ 08682 ? 220100 కు సమాచారం అందించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థి నాగ్‌పూర్‌లో.. నీట్ పరీక్ష కేంద్రం యూఏఈలో..

నీట్ రీటెస్టుకు సంబంధించి తనకు యూఏఈలో పరీక్ష కేంద్రాన్ని కేటాయించారని నాగ్‌పూర్‌కు (మహారాష్ట్ర) చెందిన ఒక విద్యార్థి తెలిపాడు. ఈ విషయాన్ని ఎన్‌టీఏ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు విద్యార్థి తండ్రి చెప్పారు. ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో రద్దైన నీట్ ఎంట్రన్స్ పరీక్షను రేపు మరోసారి నిర్వహించనున్న విషయం తెలిసిందేరీ-నీట్ అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకుని చూస్తే జరిగిన పొరపాటు గురించి తెలిసిందని అబ్దుల్లా మొహమ్మద్




తాలిబ్ అనే విద్యార్థి తెలిపాడు. తాను భారత్‌లో ఉంటే తన పరీక్ష కేంద్రం మాత్రం యూఏఈలో ఉన్నట్టు అడ్మిట్ కార్డులో కనిపించిందని అన్నాడు. నాగ్‌పూర్‌లో పరీక్ష కేంద్రం కోసం అతడు దరఖాస్తు చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.ఈ విషయం ఎన్‌టీఏ దృష్టికి తీసుకెళ్లగా సాంకేతిక సమస్య కారణంగా ఇలా జరిగిందని సంస్థ తెలిపినట్టు విద్యార్థి తండ్రి తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని, సవరించిన అడ్మిట్ కార్డును జారీ చేస్తామని పేర్కొన్నట్టు చెప్పారు. ఈ మేరకు ఎన్‌టీఏ నుంచి ఈమెయిల్ వచ్చిందని వెల్లడించారు.

## బంగ్లాదేశ్‌లో హిందువుల నిరసన.. ఢాకాలో భారీ ర్యాలీ

బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. శ్రీరాముడి చిత్రంపై చెప్పు ఉంచి తమ మతవిశ్వాసాలను అవమానించారంటూ రాజధాని ఢాకాలో హిందువులు కాగడాలు, కొవ్వొత్తులతో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఉత్తర గాయిబంద జిల్లాలో శ్రీశ్రీ రాధాగోవింద దేవాలయ కమిటీ 81 అడుగుల శ్రీరాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రంగంలోకి దిగింది. అయితే, అతివాదుల నుంచి బెదిరింపులు రావడంతో కార్యక్రమం వాయిదా పడింది. ఈ నేపథ్యంలో తాజాగా కొందరు అవమానకర చర్యలకు దిగడంతో పరిస్థితి మరోసారి ఉద్రిక్తంగా మారినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఢాకాలో వేల మంది హిందువులు నిరసనకు దిగారు. పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో జై శ్రీరామ్ అని నినదిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి తరలి రావాలంటూ హిందూ మహాజ్యోత్ సంస్థ పిలుపు మేరకు శుక్రవారం సామాన్య ప్రజలు, ఇతర హిందూ సంఘాలు షహబాగ్ కూడలికి పెద్ద సంఖ్యలో వచ్చారు. అక్కడి నుంచి నేషనల్ ప్రెస్ క్లబ్ వరకూ ర్యాలీగా వెళ్లారు. ప్రెస్‌క్లబ్ ముందు భారీ మానవహారంతో నిరసన తెలిపారు. మరికొంత మంది ఢాకా రిపోర్టర్స్ యూనిటీ భవనం ముందు నిరసన చేపట్టారు. రంగపూర్‌లో నిరసన తెలిపిన వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. మైనారిటీలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉంటోందని నిరసనకారులు ఆరోపించారు. తమ మతవిశ్వాసాలను అవమానించిన వారిని 72 గంటల్లోగా అరెస్టు చేయాలని అల్టిమేటమ్ జారీ చేశారు. లేని పక్షంలో నిరసనలు మరింత తీవ్రమవుతాయని హెచ్చరించారు.



# బాదం, పల్లీలు.. గుండె ఆరోగ్యానికి ఏది బెస్ట్..?



బాదం ఎబ పల్లీలు. ఆరోగ్యంగా ఉండాలంటే డ్రై ఫ్రూట్స్ తీసుకోవాలి. అందులో ప్రధానంగా బాదం గురించి ఎక్కువగా చెబుతారు. పల్లీలు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. బాదంలో ఉండే పోషకాలు గుండెతో పాటుగా శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. పల్లీల్లోనూ ఔషధ గుణాలు ఉంటాయి. ఈ రెండు నట్స్ లో గుండె ఆరోగ్యానికి ఎక్కువగా ఏది బెస్ట్ అనేది చాలా మందిలో ఉన్న సందేహం. దీనికి నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. రెండింటితోనూ ఉన్న ప్రయోజనాలు వివరిస్తున్నారు. అదే సమయంలో జాగ్రత్తలు సూచిస్తున్నారు.గుండె ఆరోగ్య పరిరక్షణలో కూడా బాదం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) స్థాయిలను తగ్గించడంలో, రక్తనాళాలను ఆక్సిడేటివ్ నష్టాల నుంచి కాపాడడంలో, రక్తపోటును నియంత్రించడంలో తోడ్పడుతుంది. బాదాన్ని పచ్చిగా, వేయించి లేదా ఆల్మండ్ బటర్, ఆల్మండ్ మిల్క్ రూపంలో కూడా తీసుకోవచ్చు. ఈ వైవిధ్యం దానిని ఆహారంలో సులభంగా చేర్చుకునేలా చేస్తుంది. వేరుశెనగలు ఆరోగ్యకరమైన కొవ్వులు, నియాసిన్, ఫోలేట్, విటమిన్–ఇ వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. అలాగే ఇందులో ఉండే రెస్వెరాట్రోల్ అనే యాంటీ ఆక్సిడెంట్ శరీరానికి పలు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని చెబుతున్నారు. ధర పరంగా కూడా వేరుశెనగలు బాదంతో పోలిస్తే తక్కువ ఖర్చుతో లభిస్తాయి. ఒక ఔన్సు బాదంలో మీ రోజువారీ అవసరానికి సరిపడా విటమిన్ ఇ, 77 మిల్లీగ్రాముల మెగ్నీషియం అందుతుంది.రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో బాదం పప్పులు అద్భుతంగా పనిచేస్తాయి. మెగ్నీషియం రక్తపోటును, బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను అదుపులో ఉంచుతూ హృదయ సంబంధిత ఒత్తిడిని నివారిస్తుంది. పల్లీలు కూడా గుండెకు సమానమైన రక్షణను అందిస్తాయి. వీటిలో అసంతృప్త కొవ్వులతో పాటు ఎక్కువ ప్రోటీన్, నియాసిన్ , ఫోలేట్ ఉంటాయి. ముఖ్యంగా వేరుశెనగపై ఉండే పలుచని తొక్కలో లభించే నియాసిన్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. వారానికి కనీసం రెండుసార్లు వీటిని తినడం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం ప్రమాదం తగ్గుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. మానసిక ఒత్తిడి అనేది గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన అంశంగా మారింది. అయితే ప్రతిరోజూ పల్లీలు తినే వ్యక్తులలో ఆందోళన, ఒత్తిడి స్థాయిలు తక్కువగా ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. దీంతో.. ఈ రెండు గుండె సంబంధిత సమస్యల నుంచి రిలీఫ్ ఇచ్చేవిగా నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# ముంబై స్ట్రీట్ ఫుడ్ ‘పావ్ బాజీ’.. ఇంట్లోనే ఇలా ప్రిపేర్ చేయండి..!



ముంబై అనగానే చాలా మందికి అక్కడి స్ట్రీట్ ఫుడ్ పావ్ బాజీ గుర్తుకు వస్తుంది. పావ్ బాజీ తక్కువ ధరకే సూపర్ టేస్ట్ ను అందిస్తూ ముంబైలోని మధ్య తరగతి ప్రజల ఆకలిని తీరుస్తోంది. అయితే నార్త్ ఇండియా వంటకాన్ని సౌత్ లోనూ చాలామంది ఇష్టపడుతుంటారు. కానీ ఇంట్లో ఎలా చేసుకోవాలో తెలియదు. ఇప్పుడు ఈజీగా ఈ ముంబై స్ట్రీట్ ఫుడ్ ను ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అందుకు కావాల్సిన పదార్థాలు ఏంటి..? పావ్ బాజీని ఎలా తయారు చేసుకోవాలి..? పూర్తి వివరాలు ఇక్కడ చూద్దాం..’పావ్ బాజీ’ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే కూరగాయలు(బంగాళా దుంపలు, క్యారెట్, బఠానీ), పావ్ బాజీ మసాలా రెండు టేబుల్ స్పూన్ లు, వెన్న మూడు టేబుల్ స్పూన్ లు, ఉల్లిపాయలు చిన్నవి ఒకటి సన్నగా తరిగినవి, టమాటోలు రెండు కట్ చేసినవి, క్యాప్సికం ఒకటి చిన్నగా తరిగినది, అల్లం వెల్లుల్లి పేస్ట్ ఒక టేబుల్ స్పూన్, కారంపొడి ఒక టేబుల్ స్పూన్, పసుపు పొడి అర టేబుల్ స్పూన్, ఉప్పు రుచికి సరిపడా, పావ్ బన్స్ నాలుగు నుంచి ఆరు, కొత్తిమీర కొద్దిగా తీసుకోవాలి.ఇప్పుడు పావ్ బాజీ తయారీ విధానం చూస్తే ముందుగా కూరగాయలను మెత్తగా ఉడకబెట్టి మ్యాష్ చేసుకోవాలి. ఆ తర్వాత బాండీలో వెన్న వేడి చేసి ఉల్లిపాయలు, క్యాప్సికం, పేస్ట్ వేయించాలి. ఆ తర్వాత టమాటోలు, కారం, పసుపు, పావ్ బాజీ, మసాలా వేసి ఉడికించుకోవాలి. ఇప్పుడు ఉడికించిన కూరగాయల మిశ్రమాన్ని వేసి, కొద్దిగా నీరు పోసి మెత్తగా ఉడికించుకోవాలి. చివరగా కొత్తిమీర, నిమ్మరసం కలిపి పావ్ బన్స్ ను వెన్నతో వేడి చేసి వడ్డించాలి. అంతే సూపర్ టేస్టీ పావ్ బాజీ రెడీ అయినట్టే..

# రెస్టారెంట్ స్టైల్ “పాలకూర చికెన్” ట్రై చేస్తారా..?



చికెన్‌తో చేసే వంటకాల్లో పాలకూర చికెన్ ఒక ప్రత్యేకమైన, పోషక విలువలు అధికంగా ఉండే వంటకం. పాలకూరలో ఉండే ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్–ం, విటమిన్–అ వంటి పోషకాలు.. చికెన్‌లోని ప్రోటీన్లు, మినరల్స్‌తో కలిసి శరీరానికి మంచి శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా పిల్లలు, యువత, రక్తహీనతతో బాధపడేవారికి ఈ వంటకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అన్నం, రోటీ, చపాతీ, నాన్‌లలోకి ఈ కూర అద్భుతంగా ఉంటుంది. పాలకూరలోని ఐరన్ రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. అలానే చికెన్‌లోని ప్రోటీన్లు కండరాల ఎదుగుదలకు దోహదపడతాయి. వీటిలో ఉండే విటమిన్–ం, విటమిన్–అ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పిల్లలు, గర్భిణులు, బలహీనంగా ఉన్నవారికి ఇది మంచి పోషకాహారంగా పనిచేస్తుంది. అంతే కాకుండా తక్కువ నూనెతో తయారు చేస్తే ఇది ఆరోగ్యకరమైన హై–ప్రోటీన్ భోజనంగా మారుతుంది. మరి ఇంకెందుకు ఆలస్యం.. రుచికరమైన పాలకూర చికెన్‌ను ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. కావాల్సిన పదార్థాలు.. చికెన్ – 500 గ్రాములు పాలకూర – 1 నుంచి 2 కట్టలు ఉల్లిపాయలు – 2 (సన్నగా తరిగినవి) పచ్చిమిర్చి – 3 నుంచి 4 అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్ కారం – 1½ టీస్పూన్లు పసుపు –½ టీస్పూన్ ధనియాల పొడి – 1 టీస్పూన్ గరం మసాలా –½ టీస్పూన్ జీలకర్ర –½ టీస్పూన్ కొత్తిమీర – కొద్దిగా నూనె లేదా నెయ్యి – 3 టేబుల్ స్పూన్లు ఉప్పు – రుచికి తగినంత నిమ్మరసం – 1 టీస్పూన్ (ఐచ్ఛికం) తయారీ విధానం.. ముందుగా చికెన్‌ను శుభ్రంగా కడిగి అందులో ఉప్పు, పసుపు, కారం, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి బాగా కలపాలి. దీన్ని కనీసం 30 నిమిషాల పాటు మ్యారినేట్ చేయాలి. ఇలా చేయడం వల్ల చికెన్‌కు మసాలాలు బాగా పట్టి కూర మరింత రుచిగా తయారవుతుంది. పాలకూర ఆకులను శుభ్రంగా కడిగి పచ్చిమిర్చితో కలిసి వేడి నీటిలో 2 నుంచి 3 నిమిషాలు ఉడికించాలి. అనంతరం వెంటనే చల్లటి నీటిలో వేయాలి. దీంతో పాలకూర సహజమైన ఆకుపచ్చ రంగు అలాగే ఉంటుంది. ఇప్పుడు వీటిని మిక్సీలో వేసి మెత్తని పేస్ట్‌లా గ్రైండ్ చేసి పక్కన పెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె వేడి చేసి జీలకర్ర వేయాలి. ఆ తర్వాత ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. ఇప్పుడు మ్యారినేట్ చేసిన చికెన్ వేసి బాగా కలిపి, మూతపెట్టి మధ్యస్థ మంటపై ఉడికించాలి. చికెన్ నుంచి వచ్చే నీటిలోనే కొంతసేపు మగ్గనివ్వాలి. చికెన్ సగం ఉడికిన తర్వాత సిద్ధం చేసుకున్న పాలకూర పేస్ట్, ధనియాల పొడి వేసి బాగా కలపాలి. అవసరమైతే కొద్దిగా వేడి నీరు జోడించవచ్చు. తక్కువ మంటపై మరో 10 నుంచి 15 నిమిషాలు ఉడికించాలి. చివరగా గరం మసాలా, కొత్తిమీర చల్లి మరో రెండు నిమిషాలు ఉడికించి స్టవ్ ఆఫ్ చేయాలి. కావాలనుకుంటే కొద్దిగా నిమ్మరసం జోడిస్తే మరింత రుచిగా ఉంటుంది. సర్వింగ్ సూచనలు.. వేడి వేడి పాలకూర చికెన్‌ను తెల్ల అన్నం, జీరా రైస్, రోటీ, చపాతీ, బటర్ నాన్ లేదా పరాటాలతో సర్వ్ చేసుకోవచ్చు. పక్కన ఉల్లిపాయ ముక్కలు, నిమ్మచెక్కలు ఉంటే రుచి మరింత పెరుగుతుంది. ఇంతే.. రుచికరమైన, పోషకాలు నిండిన పాలకూర చికెన్ రెడీ! ఒకసారి ఈ రెసిపీ ట్రై చేస్తే మళ్లీ మళ్లీ చేసుకోవాలనిపించేంత రుచిగా ఉంటుంది.


# అబ్బా.. ఈ “క్రిస్పీ ఎగ్ బాల్స్” ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ తినాల్సిందే..!



సాధారణంగా సాయంత్రం వేళల్లో టీతో పాటు ఏదైనా కరకరలాడే స్నాక్ తినాలనిపిస్తే.. ఇంట్లోనే సులభంగా తయారు చేసుకునే క్రిస్పీ ఎగ్ బాల్స్  బెస్ట్ ఆప్షన్. బయట ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో దొరికే ఈ రుచికరమైన స్నాక్‌ను కేవలం 20–25 నిమిషాల్లో ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. బయట కరకరలాడే కోటింగ్, లోపల మెత్తగా ఉండే ఎగ్ స్టఫింగ్‌తో ఈ స్నాక్ పిల్లల నుంచి పెద్దల వరకు అందరినీ ఆకట్టుకుంటుంది. పుట్టినరోజు పార్టీలు, వీకెండ్ స్నాక్స్, అతిథులు ఇంటికి వచ్చినప్పుడు కూడా వీటిని ప్రత్యేకంగా సర్వ్ చేయవచ్చు. గుడ్లలో ప్రోటీన్లు, విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ప్రోటీన్లు శరీర కండరాల పెరుగుదలకు సహాయపడితే.. విటమిన్ డి, బి12 మెదడు పనితీరు, ఎముకల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. అందువల్ల ఈ ఎగ్ బాల్స్ రుచికరమైన స్నాక్ మాత్రమే కాదు.. పోషకాలు అందించే హెల్తీ ఈవెనింగ్ ట్రీట్ కూడా. ముఖ్యంగా పిల్లలు గుడ్లు తినడానికి ఇష్టపడకపోతే.. ఇలా ఎగ్ బాల్స్ రూపంలో తయారు చేసి ఇస్తే ఎంతో ఇష్టంగా తింటారు. కావలసిన పదార్థాలు.. ఉడికించిన గుడ్లు – 4 (తురిమినవి లేదా చిన్న ముక్కలుగా కట్ చేసినవి) ఉల్లిపాయ – 1 (సన్నగా తరిగినది) పచ్చిమిర్చి – 2 (సన్నగా తరిగినవి) అల్లం–వెల్లుల్లి తరుగు – 1 టీ స్పూన్ కారం – అర టీ స్పూన్ మిరియాల పొడి – అర టీ స్పూన్ గరం మసాలా – అర టీ స్పూన్ కొత్తిమీర – కొద్దిగా ఉప్పు – రుచికి తగినంత కార్న్‌ఫ్లోర్ లేదా మైదా – 2 టేబుల్ స్పూన్లు బ్రెడ్ క్రంబ్స్ – అవసరమైనంత నూనె – డీప్ ఫ్రై కోసం సరిపడా తయారీ విధానం.. ఒక పెద్ద బౌల్‌లో తురిమిన గుడ్లు, ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, అల్లం–వెల్లుల్లి తరుగు, కొత్తిమీర వేయండి. తర్వాత అందులో కారం, మిరియాల పొడి, గరం మసాలా, ఉప్పు, కార్న్‌ఫ్లోర్ వేసి అన్నీ బాగా కలిసేలా మిక్స్ చేయండి. 2.1ఐ 337 సిద్ధం చేసిన మిశ్రమాన్ని చేతులతో చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. అన్ని బాల్స్ ఒకే సైజులో ఉంటే సమానంగా వేగుతాయి. ఒక చిన్న గిన్నెలో మైదా లేదా కార్న్‌ఫ్లోర్‌లో కొద్దిగా నీళ్లు వేసి పల్చటి పేస్ట్ తయారు చేయాలి. ఇప్పుడు ప్రతి ఎగ్ బాల్‌ను ఈ పేస్ట్‌లో ముంచి, వెంటనే బ్రెడ్ క్రంబ్స్‌లో పూర్తిగా రోల్ చేయాలి. (ఇలా చేస్తే ఎగ్ బాల్స్ బయట కరకరలాడే టెక్స్చర్‌ను పొందుతాయి.) కడాయిలో నూనె వేసి మీడియం మంటపై వేడి చేయాలి. నూనె సరైన వేడికి వచ్చిన తర్వాత ఎగ్ బాల్స్‌ను ఒక్కొక్కటిగా వేయాలి. వాటిని బంగారు రంగు వచ్చే వరకు నెమ్మదిగా తిప్పుతూ వేయించాలి. వేయించిన ఎగ్ బాల్స్‌ను టిష్యూ పేపర్‌పైకి తీసి అదనపు నూనె తొలగించాలి. తర్వాత వేడివేడిగా టమాటా కెచప్, మయోనైస్ లేదా పుదీనా చట్నీతో సర్వ్ చేస్తే రుచి మరింత పెరుగుతుంది. మరింత టేస్ట్ కోసం టిప్స్.. మిశ్రమంలో కొద్దిగా ఉడికించిన ఆలుగడ్డ ముద్ద కలిపితే బాల్స్ విరిగిపోకుండా ఉంటాయి. చీజ్ ముక్కను మధ్యలో పెట్టి బాల్స్ తయారు చేస్తే చీజ్ ఎగ్ బాల్స్గా మరింత రుచిగా ఉంటాయి. పిల్లల కోసం తక్కువ కారం, ఎక్కువ చీజ్‌తో తయారు చేయవచ్చు. మరింత క్రిస్పీగా కావాలంటే డబుల్ కోటింగ్ (రెండుసార్లు బ్రెడ్ క్రంబ్స్) చేయండి. డీప్ ఫ్రై చేయకుండా ఎయిర్ ఫ్రైయర్‌లో కూడా వీటిని తయారు చేయవచ్చు.

# ఆరోగ్యవంతులు రోజుకు ఎన్నిసార్లు మూత్రవిసర్జన చెయ్యాలి? అలా చేస్తే డేంజర్!

మన శరీరంలో నిరంతరం జరిగే రసాయన ఉత్పత్తుల ప్రక్రియలో వ్యర్థాలను తొలగించడం అత్యంత కీలకమైన అంశం. ఈ వ్యవస్థలో అతి ముఖ్యమైన పాత్ర పోషించేది మూత్ర విసర్జన . చాలా మంది రోజువారీ బిజీ జీవితంలో దీనిని ఒక సాధారణ విషయంగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే, ఒక వ్యక్తి రోజుకు ఎన్నిసార్లు మూత్ర విసర్జన చేస్తాడనేది వారి శారీరక ఆరోగ్యాన్ని కచ్చితంగా అంచనా వేయడానికి సహాయపడే ఒక అద్భుతమైన సూచిక. శరీర తత్వాన్ని బట్టి, ఆహార, ద్రవాలను బట్టి మూత్ర విసర్జన ఒక్కొక్కరి శరీర తత్వాన్ని బట్టి, వారు నిత్యం తీసుకునే ఆహారం మరియు ద్రవ పదార్థాల మోతాదుల ఆధారంగా ఈ మూత్ర విసర్జన సంఖ్య మారుతూ ఉంటుంది. అయినప్పటికీ, వైద్యులు నిర్దేశించిన సగటు ప్రమాణాల కంటే చాలా తక్కువగా లేదా చాలా ఎక్కువగా మూత్ర విసర్జన చెయ్యకూడదు.అలా మూత్ర విసర్జన చేస్తున్నారు అంటే ఖచ్చితంగా ఏదో ఒక అనారోగ్య సమస్యకు ముందస్తు హెచ్చరిక కావచ్చు. ఆరోగ్యవంతుడు రోజులో ఇన్నిసార్లు మూత్ర విసర్జన చెయ్యొచ్చు అందుకే, ఒక సాధారణ ఆరోగ్యవంతుడైన మనిషి 24గంటల వ్యవధిలో ఎన్నిసార్లు మూత్ర విసర్జనకు వెళ్లాలి, అలాగే ఏ ఏ పరిస్థితులలో దీనిని తీవ్రంగా పరిగణించాలో ఇక్కడ తెలుసుకుందాం.యూరాలజిస్టుల అభిప్రాయం ప్రకారం, ఒక సాధారణ వ్యక్తి 24గంటల రోజువారీ వ్యవధిలో 4 నుంచి 10సార్లు మూత్ర విసర్జనకు వెళ్లడం పూర్తిగా సహజం. ఈ సంఖ్య వ్యక్తిగతంగా మారుతుంటుంది. మూత్ర విసర్జనను ప్రభావితం చేసే అంశాలు ఇవే మన శరీరంలో ఉండే మూత్రాశయ పరిమాణ సామర్థ్యం, తీసుకునే పానీయాల స్వభావం మరియు వయస్సు వంటి అనేక అంశాలు దీనిని శాసిస్తాయి. ఉదాహరణకు, కొందరికి మూత్రాశయంలో ఎక్కువ పరిమాణంలో ద్రవాన్ని నిల్వ ఉంచే సామర్థ్యం ఉంటుంది, మరికొంతమందికి తక్కువ సామర్థ్యం ఉంటుంది.అలాగే, మనం తాగే నీరు, పండ్ల రసాలు లేదా కాఫీ, టీ వంటి పానీయాలు కూడా ఈ సంఖ్యను ప్రభావితం చేస్తాయి. ఇలా ఉంటే మూత్ర వ్యవస్థ ఆరోగ్యంగా పని చేస్తోందని అర్థం కెఫీన్ లేదా ఆల్కహాల్ ఎక్కువగా తీసుకునే వ్యక్తులలో మూత్ర ఉత్పత్తి సహజంగానే ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఇవి శరీరంపై మూత్రవిసర్జన కారకాలుగా డైయూరిటిక్ లక్షణాలను ప్రదర్శిస్తాయి. ఒకవేళ మీరు రోజంతా సరిపడా ద్రవాలను తీసుకుంటూ ఉన్నప్పటికీ పైన పేర్కొన్న పరిమితుల్లోనే మూత్ర విసర్జన జరుగుతుంటే మీ మూత్ర వ్యవస్థ ఆరోగ్యంగా పని చేస్తోందని అర్థం చేసుకోవాలి. తక్కువ , ఎక్కువ మూత్ర విసర్జన.. నిర్లక్ష్యం చెయ్యొద్దు రోజుకు నాలుగు సార్ల కంటే తక్కువగా మూత్ర విసర్జన చేయడం లేదా 24 గంటల సమయంలో మొత్తం మూత్రం పరిమాణం 400 మిల్లీలీటర్ల కంటే తక్కువకు పడిపోవడాన్ని వైద్య పరిభాషలో ‘ఒలిగురియా’ అంటారు. ఇది శరీరంలో కొన్ని రకాల లోపాలను, ప్రమాదాలను తెలియజేస్తుంది. సాధారణ పరిమితిని దాటి రోజుకు 10 సార్లు కంటే ఎక్కువగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తే, ఆ పరిస్థితిని కూడా తేలికగా తీసుకోకూడదు. కనుక మూత్ర విసర్జన సాధారణం కన్నా తక్కువ ఉన్నా, ఎక్కువగా ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలి.



# స్పోర్ట్స్ న్యూస్

# గాయాల నెపంతో ఐపీఎల్‌ను మధ్యలో వీడేవారిని నిషేధించాలి: గావస్కర్

ఐపీఎల్‌ను తేలికగా తీసుకునే కొంతమంది విదేశీ ప్లేయర్లపై టీమిండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ అసహనం వ్యక్తం చేశాడు. బీసీసీఐ ఎన్ని చర్యలు తీసుకున్నా.. ఏదో ఒక కారణం చెప్పి టోర్నీ మధ్యలోనే జట్టును వీడి వెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. జట్టులో అవకాశాలు రాకపోతే గాయాల సాకు చెప్పి స్వదేశంలో వేరే టోర్నీల్లో ఆడుతున్నారని ఆరోపించాడు. అలాంటి విదేశీ క్రికెటర్లపై బీసీసీఐ కఠిన చర్యలు తీసుకోవాలని సూచించాడు‘ఐపీఎల్ వేలంలో ఒక ఫ్రాంచైజీ ప్లేయర్‌ను కొనుగోలు చేసిన తర్వాత.. తాము అందుబాటులో ఉండటం లేదని చెప్పేవారిపై బీసీసీఐ ఇప్పటికే రెండేళ్ల నిషేధం విధిస్తోంది. ఆ నిబంధన బాగుంది. అదే సమయంలో కొందరు విదేశీ ప్లేయర్లు గాయం పేరు చెప్పి టోర్నీ మధ్యలోనే స్వదేశాలకు వెళు న్నారు. తుది జట్టులో చోటు దక్కకపోతే స్వదేశంలో లోకల్ టోర్నీల్లో ఆడుతున్నారు. అలాంటివారిపై కూడా బీసీసీఐ నిషేధం విధించేలా కఠిన చర్యలు తీసుకోవాలి. ఐపీఎల్ అంటే చాలామంది ప్లేయర్లు తేలికగా తీసుకుంటున్నారు. కొన్నిసార్లు తమ దేశ బోర్డులతో కుమ్మక్కై.. గాయపడినట్లు సాకుగా చెబుతున్నారు. టోర్నీ మధ్యలో జట్టును వీడటం వల్ల ఫ్రాంచైజీలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోలేకపోతున్నాయి’ అని గావస్కర్ వెల్లడించాడు.‘ప్లేయర్ ఫీజులో 10 శాతం విదేశీ బోర్డుకు వెళ్తుంది. ఆ ప్లేయర్ ఆడితేనే ఫ్రాంచైజీల నుంచి బోర్డులకు ఆదాయం వస్తుంది. ఎవరైతే టోర్నీ మధ్యలోనే జట్టును వీడుతారో.. వారికి మ్యాచ్ ఫీజుల్లోనూ కోత విధించాలి. బీసీసీఐ ఇప్పుడు విదేశీ బోర్డులపై కాసుల వర్షం కురిపిస్తుంది. ఫ్రాంచైజీలు భారీ మొత్తాలు ఖర్చు చేస్తుంటే.. పూర్తి టోర్నీకి అందుబాటులో ఉండటం ప్లేయర్ల బాధ్యత. ఓవర్సీస్ ప్లేయర్లు ఫ్రాంచైజీలకు సహకారం అందించడం లేదు. పూర్తి స్థాయి టోర్నీకి అందుబాటులో లేని ఆటగాళ్ల కాంట్రాక్ట్‌లను రద్దు చేయాలి. ప్రపంచంలోనే అత్యుత్తమ టీ20 లీగ్‌గా ఐపీఎల్ గుర్తింపు పొందింది. అంతేకాదు, సాధారణ స్థాయి విదేశీ ఆటగాళ్లను కూడా మిలియనీర్లుగా మార్చే వేదికగా నిలిచింది. అలాంటి టోర్నీకి పూర్తి నిబద్ధత చూపాల్సిన బాధ్యత ప్రతి ఆటగాడిపైనా ఉంది’ అని గావస్కర్ తెలిపాడు.




## వైభవ్‌ను ‘టార్గెట్’ చేస్తారా- శ్రీలంక కెప్టెన్ సమాధానం ఇదే..

శ్రీలంకలో జరుగుతున్న ముక్కోణపు సిరీస్ తుది అంకానికి చేరింది. భారత్, శ్రీలంక ‘ఎ’ జట్లు టైటిల్ పోరులో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయ్యాయి. దంబుల్లా వేదికగా ఇరుజట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో శ్రీలంక- ‘ఎ’ జట్టు కెప్టెన్ సహాన్ అరాచిగే టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు.ఓ స్పోర్ట్స్ ఛానల్‌లో శ్రీలంక కెప్టెన్ సహాన్ మాట్లాడుతూ.. భారత్‌తో జరిగే తుది పోరు గురించి పలు విషయాలను వెల్లడించాడు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన వాగ్వాదం తర్వాత మీరు వైభవ్‌ను టార్గెట్ చేస్తారా? అని మీడియా నుంచి ప్రశ్న ఎదురైంది. అందుకు సహాన్ అరాచిగే సమాధానం ఇస్తూ... తాము ఫైనల్లో వైభవ్‌ని టార్గెట్ చేయబోమని తెలిపాడు. తమ వాళ్లు ఎవరినీ, ఏ విషయాన్ని కూడా ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకోరని, ఆటను తాము ఆస్వాదిస్తున్నామని పేర్కొన్నాడు. సూపర్ ఓవర్ లాంటి సందర్భాల్లో ఆటగాళ్లు భావోద్వేగాలకు లోనుకావడం సహజమని, ఆటలో ఇలాంటివి సాధారణమని అరాచిగే స్పష్టం చేశాడు.భారత్‌తో ఫైనల్‌కు తాము పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నామన్నాడు. బ్యాటింగ్ విషయంలోతమకు ఎలాంటి సమస్యా లేదని, తమ బౌలింగ్ విభాగంలో ఫాస్ట్ బౌలర్లు, స్పిన్నర్లు మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నాడు. భారత్‌తో పోటీ కోసం తాము ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు అరాచిగే తెలిపాడు. కాగా లీగ్ దశలో తొలుత శ్రీలంకపై భారత్ ఎనిమిది పరుగుల స్వల్ప తేడాతో గట్టెక్కగా.. రెండో మ్యాచ్‌లో లంక సూపర్ ఓవర్లో విజయం సాధించింది. ఇక ఇరుజట్లు అఫ్గానిస్థాన్‌పై విజయం సాధించి ఫైనల్లో అడుగుపెట్టాయి.



## ఫార్ములా వన్ అధ్యయనానికి టాస్క్ ఫోర్స్.. 2028లో ఇండియన్ గ్రాండ్ పిక్స్ సాధ్యమేనా..!

భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ వేగం పుంజుకోనుంది. ఫార్ములా వన్ రేసును ఆరంభించేందుకు క్రీడా మంత్రిత్వ శాఖ పావులు కదుపుతోంది. క్రీడా మంత్రి మన్సూఖ్ మాండవీయ( టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. త్వరలోనే ఫార్ములా వన్.. వంటి మోటార్ స్పోర్ట్స్ పోటీల నిర్వహణపై దృష్టి సారించాలని ఆదేశించారు. 2028లో భారత గడ్డపై మోటార్ గ్రాండ్ ప్రిక్స్ ఈవెంట్ జరపడమే లక్ష్యంగా టాస్క్ ఫోర్స్ సలహాలు, సూచనలు ఇవ్వనుంది.సాకర్‌తో పాటు మోటార్ స్పోర్ట్స్ వంటి ఆటల్ని ఇష్టపడే భారతీయులు చాలామందే. బుల్లెట్ వేగంతో రయ్‌రయ్‌మంటూ ట్రాక్ మీద కార్లు దూసుకెళ్లే ఫార్ములా వన్‌ను చూసేందుకు రెండు కళ్లు చాలవు. అందుకే.. ఈ ఆటను మనదేశంలోకి మళ్లీ తీసుకొచ్చేందుకు క్రీడల మంత్రి మన్సూఖ్ మాండవీయ ప్రయత్నాలు చేస్తున్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. భారతదేశంలో ప్రస్తుతం మోటార్ స్పోర్ట్స్ పరిస్థితి ఎలా ఉంది? అనేది తేల్చడం కోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్‌లో ఈ ఆటనుభారత్‌లో మోటార్ స్పోర్ట్స్ అధ్యయనానికి నలుగురు ? ఐదుగురు సభ్యులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశాం. ప్రస్తుతం మనదేశంలో ఈ ఆటకు ఎంత ఆదరణ ఉంది? మోటార్ స్పోర్ట్స్ విస్తరణ అవకాశాలు.. వంటి అంశాలపై టాస్క్ ఫోర్స్ దృష్టి సారించనుంది. భారత్‌లో ఈ ఆటను అభివృద్ధి చేయడం ద్వారా ఒనగూరే అంతర్జాతీయ, ఆర్థిక, పర్యాటక, పెట్టుబడి పరమైన ప్రయోజనాలను ఈ బృందం అధ్యయనం చేయనుంది. రెండేళ్లలో ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ నిర్వహించడమే మా లక్ష్యం అని మాండవీయ పీటీఐతో పేర్కొన్నారు. నిరుడు డిసెంబర్‌లో భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ అభిమానుల సంఖ్య 7.9 కోట్లుగా ఉందని ఫార్ములా వన్ గణాంకాలు వెల్లడించాయి.



## ఇంగ్లండ్ వన్డే సిరీస్‌కు హార్దిక్ పాండ్య దూరం!

స్పోర్ట్స్ డెస్క్: టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య వచ్చే నెలలో ఇంగ్లండ్ తో జరగబోయే వన్డే సిరీస్ కు దూరమయ్యాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (అసీఇ) లో శిక్షణ పొందుతుండగా అతడి తొడకండరాలకు గాయమైంది. కోలుకోవడానికి అంచనా వేసిన దానికంటే ఎక్కువ సమయం పడుతుందని సమాచారం. దీంతో ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో జరిగే టీ20 సిరీస్‌లతో పాటు సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్న ఆసియా క్రీడల జట్టులోనూ సెలెక్టర్లు అతడిని ఎంపిక చేయలేదు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని అతని వర్క్‌లోడ్‌ను మేనేజ్ చేయడానికే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. ప్రస్తుతం హార్దిక్ బౌలింగ్ చేసేందుకు పూర్తిగా ఫిట్‌గా లేదని సమాచారం. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ సారథ్యంలో అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో కూడా హార్దిక్ ఆడటం లేదు. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇంగ్లండ్ టూర్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అనేది జూన్ 22న జరిగే అతని ఫిట్‌నెస్ టెస్ట్ ఆధారంగా తేలనుంది. ఐపీఎల్ ఫైనల్‌లో కండరాల నొప్పితో బాధ పడుతున్న కోహ్లీ ప్రస్తుతం లండన్‌లో ఉంటూనే వేగంగా కోలుకుంటున్నాడు.అతడు కూడా అఫ్గాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. జూన్ 22న బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వైద్య బృందం అతని ఫిట్‌నెస్‌ను పునఃసమీక్షించనుంది. ఆ పరీక్షలో పాస్ అయితేనే జూలైలో జరిగే ఇంగ్లండ్ వన్డే సిరీస్‌కు కోహ్లీ ఎంపికవుతాడు. సీనియర్ ఆటగాళ్ల గాయాల బెడద గిల్ నేతృత్వంలోని యువ జట్టుకు సవాలుగా మారుతుంది.




## ఫిఫా ప్రపంచ కప్2026: మెస్సీపై ఫిఫాకు అల్జీరియా ఫిర్యాదు



స్పోర్ట్స్ డెస్క్: ఫిఫా ప్రపంచ కప్2026లో తొలి మ్యాచ్‌లో అల్జీరియాపై అర్జెంటీనా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్ లియోనెల్ మెస్సి హ్యాట్రిక్ గోల్స్ కొట్టి.. రికార్డు సృష్టించాడు. తదుపరి మ్యాచ్‌లో గెలిచి నాకౌట్ బెర్తు కన్ఫర్మ్ చేసుకోవాలని ఉత్సాహంతో ఉన్న అర్జెంటీనా జట్టుకు ఊహించని షాక్ ఎదురైంది. రిఫరీ పూర్ అంపైరింగ్ కారణంగా తాము ఓడిపోయామంటూ అల్జీరియా ఫిఫాకు ఫిర్యాదు చేసింది. రాయిటర్స్ కథనం ప్రకారం...మెస్సి మ్యాచ్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించాడని అల్జీరియా ఫిర్యాదులో పేర్కొంది. తమ జట్టు ఆటగాడిని ఉద్దేశపూర్వకంగా కిందపడేసినప్పటికీ మెస్సికి రిఫరీ రెడ్ కార్డు జారీ చేయలేదని వెల్లడించింది. అసలు మ్యాచ్ సరైన రీతిలో జరగలేదంటూ, మ్యాచ్‌లో జరిగిన తప్పిదాలను ప్రత్యేకంగా చూపిస్తూ ఫిఫా రిఫరీయింగ్ కమిషన్‌కు లేఖను అందించింది. ఆట తొలి అర్ధ భాగంలో అర్జెంటీనా కెప్టెన్ మెస్సి ఉద్దేశపూర్వకంగా తమ కెప్టెన్ ఐస్సా మాండీ పిక్కపై కాలు వేసి.. అతడు పడిపోయేందుకు కారణమయ్యాడని అల్జీరియా తెలిపింది. అలానే వెనుక నుంచి మెస్సి తన బూటుతో మాండీని తన్నినట్లు కూడా తెలుస్తోందని, మెస్సిని మైదానం నుంచి బయటకు పంపాలని తాము డిమాండ్ చేసినా.. రిఫరీ సైమన్ మార్సినియాక్ అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అల్జీరియా పేర్కొంది.రెండో అర్ధభాగంలో అర్జెంటీనా మిడ్‌ఫీల్డర్ అలెక్సిస్‌మాక్ అల్లిస్టర్ తమ జట్టు ఆటగాడు ఇబ్రహీం మజాపై మోచేతితో దాడి చేసినట్లు అల్జీరియా లేఖలో ఆరోపించింది. ఈ దాడి పట్ల కూడా రిఫరీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తమను షాక్‌కు గురి చేసిందని, మ్యాచ్ మొత్తంలో రిఫరీ అర్జెంటీనాకు సానుకూలంగా ఉన్నారని ఆరోపించింది. రిఫరీ తప్పిదాల వల్లే తమపై అర్జెంటీనా విజయం సాధించిందని, వెంటనే మెస్సీతో పాటు రిఫరీపై యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నామని అల్జీరియా ఫిర్యాదులో పేర్కొంది.

## ఢిల్లీ క్యాపిటల్స్ కోసం ‘రిషభ్ పంత్’ భారీ త్యాగం.. ఏకంగా 12 కోట్లు డౌన్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు టీమిండియా క్రికెటర్ రిషభ్ పంత్. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్‌ను లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రూ.27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అలా రెండేళ్ల పాటు ఈ క్యాష్ రిచెస్ట్ లీగ్‌లో అత్యధిక ధర సొంతం చేసుకున్న ప్లేయర్ గా ఉన్న పంత్‌ను ఎల్ఎస్‌జీ ఫ్రాంఛైజీని వీడుతాడని వార్తలు వస్తున్నాయి. అంతేకాక అతడి జీతంలో కూడా భారీ కోత పడనున్నట్లు సమాచారం.ఓ జాతీయ స్పోర్ట్స్ ఛానల్ నివేదిక ప్రకారం... ఢిల్లీ క్యాపిటల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో ఒక ట్రేడ్‌ను ప్రారంభించింది. ఆ ఒప్పందం ప్రకారం ఢిల్లీ క్యాపిటల్స్‌కు పంత్ తిరిగి వస్తాడు. అతడు 2025కు ముందు వరకు ఢిల్లీ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మరోవైపు ఈ ట్రేడ్‌లో భాగంగా కుల్దీప్ యాదవ్ లఖ్‌నవూకు వెళ్తాడు. ఈ ఒప్పందం తర్వాత ఈ ఇద్దరు ఆటగాళ్లు తమ తమ సొంత జట్లకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ ఒప్పందంలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పంత్ తన వేతనంలో భారీ కోతకు అంగీకరించనున్నాడు.రూ. 27 కోట్లకు పంత్‌ను తీసుకోవడం డీసీకి సాధ్యం కాలేదు. పంత్ సవరించిన ఫీజు అతని ప్రస్తుత జీతంలో సగం కంటే కొద్దిగా ఎక్కువగా ఉంటుంది. అంటే ఈ కీపర్ బ్యాటర్ సుమారు రూ. 15 కోట్ల ఫీజుకు అంగీకరించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. మరోవైపు, లఖ్?నవూ సూపర్ జెయింట్స్‌లో కుల్దీప్ పారితోషికం రూ. 13.25 కోట్లుగా యథాతథంగా ఉంటుందని ఆ నివేదిక పేర్కొంది. మొత్తంగా ఢిల్లీ క్యాపిటల్స్ కోసం పంత్ భారీ త్యాగం చేయబోతున్నాడని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. రిషభ్ పంత్ కెప్టెన్సీలో ఎల్ఎస్‌జీ 2025లో 7వ స్థానంలో, 2026లో 10వ స్థానంలో నిలిచింది.



# సినిమా

## ఈ వీక్ మూవీ రిపోర్ట్ ఎలా ఉందంటే?

ఈ వారంలో థియేటర్లలోకి వచ్చిన సినిమాలు, ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న కొత్త కంటెంట్ చూసిన తర్వాత ఒక విషయం క్లియర్ గా తెలుస్తోంది.

ఈ వారంలో థియేటర్లలోకి వచ్చిన సినిమాలు, ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న కొత్త కంటెంట్ చూసిన తర్వాత ఒక విషయం క్లియర్ గా తెలుస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్ కోసం ఒక సినిమా, యూత్ కోసం మరో మూవీ, కంటెంట్ ప్రియుల కోసం ప్రత్యేకమైన చిత్రం, ఇంట్లో కూర్చుని నవ్వుకోవాలనుకునేవారికి ఓటీటీ సిరీస్ సిద్ధంగా ఉన్నాయి. మరి ఈ వీక్ లో వచ్చిన వాటిలో ఏ మూవీ ఎలా పెర్ఫామ్ చేస్తోంది? అన్నది ఓసారి చూద్దాం.

**మా ఇంటి బంగారం**

సమంత లీడ్ రోల్ లో తెరకెక్కిన మా ఇంటి బంగారం ఈ వీకెండ్ లో ఫ్యామిలీ ఆడియన్స్ కు మంచి సెలెక్షన్ గా నిలుస్తోంది. సినిమా ఎక్కడా బోర్ కొట్టకుండా సాఫీగా సాగిపోతుంది. రెగ్యులర్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఆ చిత్రంలో సమంత యాక్షన్ సీన్స్ లోనూ ఆకట్టుకున్నారు. ఓ బేబీ తర్వాత నందినీ రెడ్డి- సామ్ కాంబినేషన్ పై ఏర్పడిన అంచనాలను సినిమా చాలావరకు అందుకుందని ప్రేక్షకుల అభిప్రాయం.

**బాలన్**

మలయాళ చిత్రం బాలన్ ది బాయ్ విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. మంజుమ్మల్ బాయ్స్ దర్శకుడు చిదంబరం తెరకెక్కించిన ఆ సర్వైవల్ థ్రిల్లర్ అందరికీ నచ్చకపోవచ్చు. అయితే స్టోరీ, ట్రీట్మెంట్ ను ఆస్వాదించే ప్రేక్షకులకు మాత్రం మంచి ఎక్స్పీరియన్స్ ఇస్తోంది. ముఖ్యంగా క్రిటిక్స్ నుంచి అత్యధిక ప్రశంసలు అందుకుంటున్న చిత్రం ఇదే కావడం విశేషం. కమర్షియల్ అంశాల కంటే కంటెంట్ కు ప్రాధాన్యం ఇచ్చే ప్రేక్షకులకు బెస్ట్ ఆప్షన్.

**ట్రాన్స్ ఫర్ త్రిమూర్తులు**

సీనియర్ హీరో వడ్డే నవీన్ రీఎంట్రీ మూవీ ట్రాన్స్ ఫర్ త్రిమూర్తులు మిక్స్ డ్ రెస్పాన్స్ అందుకుంటోంది. సినిమా కాన్సెప్ట్ ఆసక్తికరంగా ఉన్నప్పటికీ దర్శకత్వం అవుట్ డేటెడ్ లో సాగిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కొన్ని పాత్రలు, కొన్ని ఎలివేషన్ సన్నివేశాలు ప్రస్తుత ఆడియన్స్ టేస్ట్ కు తగ్గట్టుగా లేవని సినీ ప్రియులు చెబుతున్నారు. దీంతో మంచి ఆలోచన ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో ఎఫెక్ట్ చూపలేకపోయిందనే టాక్ వినిపిస్తోంది.




**దీవాన**

యంగ్ హీరో హర్షిత్ రెడ్డి నటించిన దీవాన యూత్ ను బాగా ఆకట్టుకుంటోంది. ప్రేమ, ఎమోషన్స్ చుట్టూ తిరిగే ఆ కథలో ఎమోషన్స్ మెయిన్ అట్రాక్షన్ గా నిలిచాయి. ప్రేమకథలను ఇష్టపడే యువతకు సినిమా కనెక్ట్ అవుతోందని టాక్. ఫ్రెండ్స్ తో కలిసి వెళ్లి చూడదగ్గ సినిమా అని ఇప్పటికే చూసినవారు అభిప్రాయపడుతున్నారు. గీతా ఆర్ట్స్ విడుదల చేయడంతో సినిమాకు మరింత గుర్తింపు వస్తోంది.

**వంద దేవుళ్లు**

విజయ్ ఆంటోనీ నటించిన వంద దేవుళ్లు మాత్రం ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విజయ్ ఆంటోనీ సినిమాలంటే ఏదో ఒక కొత్త కాన్సెప్ట్ ఉంటుందనే నమ్మకం ప్రేక్షకుల్లో ఉంది. అయితే ఈసారి ఆ మ్యాజిక్ పనిచేయలేదని టాక్. సినిమా కంప్లీట్ గా నిరాశపరచకపోయినా, పెద్దగా ఆకట్టుకునే రేంజ్ కు చేరలేదని తెలుస్తోంది. మొత్తంగా సోసో అనిపించే చిత్రంగా నిలిచింది.

**సేవ్ ది టైగర్స్ సీజన్ 3**

ఓటీటీ ఆడియన్స్ కోసం సేవ్ ది టైగర్స్ సీజన్-3 మంచి ఎంటర్టైన్మెంట్ అందిస్తోంది. తొలి రెండు సీజన్లలాగానే మూడో సీజన్ కూడా నవ్వులు పంచుతోంది. ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్య కృష్ణ మరోసారి తమ కామెడీ టైమింగ్ తో అలరిస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఎంజాయ్ చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఓటీటీ ఆప్షన్. ఏదేమైనా ఈ వీక్ లో ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ కోసం మా ఇంటి బంగారం, యూత్ కోసం దీవాన, కంటెంట్ లవర్స్ కోసం బాలన్, నవ్వుల కోసం సేవ్ ది టైగర్స్-3 ఉన్నాయని చెప్పాలి.

---

## అనిల్ రావిపూడి మరో మల్టీస్టారర్ ప్రాజెక్ట్

### వెంకటేశ్, కళ్యాణ్ రామ్ మూవీకి శ్రీకారం



టాలీవుడ్‌లో మరో భారీ మల్టీస్టారర్ చిత్రానికి తెరలేచింది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావుతో పాటు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు విచ్చేసి క్లాప్ కొట్టారు. ఇక ఈ సినిమాలో నటించబోయే కథానాయికలకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లో వెంకీ మామకు జోడీగా నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ నటిస్తోండగా.. నందమూరి హీరో కళ్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి సందడి చేయనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అనిల్ రావిపూడికి బాగా కలిసివచ్చిన సంక్రాంతి సీజన్‌నే ఈ సినిమాకు కూడా లాక్ చేశారు. 2027 సంక్రాంతి కానుకగా ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దగ్గుబాటి మరియు నందమూరి వంశాల హీరోలు కలిసి నటిస్తుండటంతో, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై అటు అభిమానుల్లో, ఇటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.




## కోలీవుడ్‌లో దీపావళి ఫైట్

### రజనీకాంత్ జైలర్-2తో ధనుష్ మూవీ పోటీ




కోలీవుడ్‌లో ఈ ఏడాది దీపావళి పండుగకు బాక్సాఫీస్ దగ్గర మరోసారి భారీ వార్‌కు రంగం సిద్ధమవుతోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పటికే 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకుని చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్, శాటిలైట్ రైట్స్ కోసం దిగ్గజ ఓటీటీ సంస్థల మధ్య పోటీ నెలకొంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో సందడి చేయనున్నాడు. వచ్చే వారం నుంచి హృతిక్ పార్ట్ షూటింగ్‌ను ప్లాన్ చేశారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే 'జైలర్ 2'ను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇదిలా ఉంటే నటుడు ధనుష్ కూడా అదే దీపావళి రేసులోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ధనుష్ కెరీర్‌లో 55వ చిత్రంగా 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తుండగా, స్టార్ హీరోయిన్లు సాయి పల్లవి, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్లో భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కూడా దీపావళికే రిలీజ్ చేసే యోచనలో నిర్మాతలు ఉన్నారు. ప్రస్తుతం రెండు టీమ్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, చివరి షెడ్యూల్ షూటింగ్స్‌తో బిజీగా ఉన్నాయి. ఒకవైపు రజనీకాంత్ క్రేజ్, మరోవైపు ధనుష్ కంటెంట్.. దీంతో ఈ దీపావళికి కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.

## మూవీ రివ్యూ : దీవానా

**మెయిల్ మూవీ.. తరగతి గది దాటి వెబ్ సిరీస్ తో ఆకట్టుకున్న యువ నటుడు హర్షిత్ రెడ్డి.. ఇప్పుడు 'దీవానా' అనే ప్రేమకథా చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.**




నటీనటులు: హర్షిత్ రెడ్డి - స్నేహ మణిమేఘలై - నరేష్ - ఝాన్సీ- వేణు యల్దండి - రఘు కారుమంచి - జీవన్ తదితరులు
సంగీతం: ఈశ్వర్ చంద్
ఛాయాగ్రహణం: వంశీ పచ్చిపులుసు
నిర్మాతలు: వాసుదేవ్ కొప్పినేని - విద్య కార్యంపూడి
రచన - దర్శకత్వం: శ్రీకాంత్ సంగిశెట్టి

మెయిల్ మూవీ.. తరగతి గది దాటి వెబ్ సిరీస్ తో ఆకట్టుకున్న యువ నటుడు హర్షిత్ రెడ్డి.. ఇప్పుడు 'దీవానా' అనే ప్రేమకథా చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కొత్త దర్శకుడు.. కొత్త నిర్మాతలు కలిసి చేసిన ఈ సినిమాను గీతా డిస్ట్రిబ్యూషన్ సంస్థ రిలీజ్ చేయడంతో దీనిపై అంచనాలు పెరిగాయి. మరి ఈ లవ్ స్టోరీ ప్రేక్షకులను మెప్పించిందా? చూద్దాం పదండి.

కథ: మున్నా (హర్షిత్ రెడ్డి) డిగ్రీ పూర్తి చేసి ఆవారాగా తిరిగే కుర్రాడు. అతడికి బాధ్యత తెలియదు. కుటుంబం కోసం తండ్రి పడే కష్టమూ పట్టదు. ఎప్పుడూ స్నేహితులతో అల్లరి చిల్లరిగా తిరుగుతుంటాడు. అలాంటి కుర్రాడు మీసేవ సెంటర్లో పని చేసే అమూల్య (స్నేహ మణిమేఘలై)ను తొలి చూపులోనే ప్రేమిస్తాడు. తన కోసమే రోజూ ఏదో ఒక బిల్లు పట్టుకుని మీసేవకు వెళ్తుంటాడు. కానీ అమూల్య మాత్రం అతణ్ని పట్టించుకోదు. అమూల్యను ఏడిపించిన వాళ్లను కొట్టి జైలుకు వెళ్లొచ్చిన మున్నా.. కుటుంబానికి దూరం కావాల్సిన పరిస్థితి వస్తుంది. అమూల్య ముందు మున్నా ప్రేమ ప్రపోజల్ పెడితే.. ప్రభుత్వ ఉద్యోగం తెచ్చుకో అప్పుడు చూద్దాం అంటుంది. దీంతో మున్నా ఆ ప్రయత్నాల్లో పడతాడు. ఈ క్రమంలో అతడికి ఎదురైన ఇబ్బందులేంటి.. నిజంగా అతను ప్రభుత్వ ఉద్యోగం తెచ్చుకున్నాడా.. ఇంతకీ అమూల్య అతణ్ని ప్రేమించిందా.. చివరికి ఈ ఇద్దరూ కలిశారా.. మున్నా కుటుంబంతో ఒక్కటయ్యాడా.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

కథనం-విశ్లేషణ: 'దీవానా'ను వీక్షిస్తుంటే రెండు వేర్వేరు చిత్రాలను మార్చి మార్చి చూస్తున్న ఫీలింగ్ కలుగుతుంది. ఒక పార్శ్వంలో ఏమో గుండెల్ని పిండేసే ఒక లవ్ స్టోరీ నడుస్తుంటుంది. హీరో హీరోయిన్ల ప్రేమకథకు అడ్డుగా నిలిచే ఒక షాకింగ్ పాయింట్ నేపథ్యంలో ఈ కథను నడిపించిన తీరుకు కదిలిపోతాం. అలాగే కుటుంబం నేపథ్యంలో కొన్ని సన్నివేశాలు కూడా ప్రేక్షకుల కళ్లలో నీళ్లు తిరిగేల్చ చేస్తాయి. ఎమోషనల్ సీన్లు అన్నింటినీ దర్శకుడు డీల్ చేసిన విధానం.. వాటిలో వచ్చే డైలాగులు ఒక టాప్ క్లాస్ సినిమా చూస్తున్న ఫీలింగ్ కలిగిస్తాయి. ఇందులో చూపించిన రెండో పార్శ్వం మాత్రం సినిమా మీద ఇంప్రెషన్ ను అంతకంతకూ తగ్గించేస్తుంటుంది. స్నేహితులతో కలిసి హీరో వేసే అల్లరి వేషాల దగ్గర్నుంచి.. ప్రేమ-ఉద్యోగం అంటూ అతను పడే పాట్లకు సంబంధించిన సీన్లన్నీ చికాకు పుట్టించేస్తాయి. ఒకే సినిమాలో ఇంత వైరుధ్యం చూసి ఆశ్చర్యం కలగక మానదు. ఎమోషనల్ సీన్లలో దర్శకుడు చూపించిన పరిణతిని మిగతా సన్నివేశాల్లో కూడా చూపించి ఉంటే.. వాటిని ఫిల్లింగ్ సీన్లలో పేర్చేసి ఉండకపోతే 'దీవానా' తెలుగులో వచ్చిన బెస్ట్ లవ్ స్టోరీల్లో ఒకటిగా నిలిచేది. ఐతే ఈ లోపం ఉన్నా సరే.. 'దీవానా' ఒక లుక్కేయడానికి ఢోకా లేని సినిమానే. ఇందులో కొన్ని సన్నివేశాలకు కదిలిపోని ప్రేక్షకుడు ఉండడంటే అతిశయోక్తి క్షదు.

మిగతా జానర్లతో పోలిస్తే లవ్ స్టోరీల్లో కొత్తదనం చూపించడం అంత తేలికైన విషయం కాదు. అమ్మాయిని తొలి చూపులోనే చూసి హీరో మైమరిచిపోవడం దగ్గర్నుంచి ప్రతి సీన్ ఏదో ఒక సినిమాలో చూసిన ఫీలింగే కలిగిస్తుంది లవ్ స్టోరీల్లో. ఇక ప్రేమకథలకు కాన్ఫ్లిక్ట్ పాయింట్ క్రియేట్ చేయడం కూడా ఒక పెద్ద సవాలే. ఐతే ఇందులో ప్రేమకథకు అడ్డుగోడగా నిలిచే పాయింట్ పూర్తిగా కొత్తది అని చెప్పలేం కానీ.. అదేంటో తెలిసినపుడు ప్రేక్షకులు విస్మయానికి గురై కాసేపు నోరెళ్లబెట్టి చూడడం మాత్రం. అప్పటిదాకా ఒకలా నడుస్తున్న సినిమా మీద.. ఆ సన్నివేశం చూడగానే పూర్తిగా అభిప్రాయమే మారిపోతుంది. సినిమా స్వరూపం కూడా మారిపోయి అక్కడ్నుంచి పైన చెప్పుకున్నట్లు వేరే కొత్త చిత్రమేదో చూస్తున్న ఫీలింగ్ కలుగుతుంది. పూర్తిగా ఎమోషనల్ గా ఈ సినిమాను నడిపిస్తే ప్రేక్షకులకు భారం అయిపోతుందనో ఏమో.. హీరో ఫ్రెండ్స్ బ్యాచ్ అల్లరి.. గొడవలతో వేరే ట్రాక్ నడిపించాడు. కానీ అవి ప్రేక్షకులకు వినోదాన్ని పంచకపోగా.. అసహనాన్ని కలిగిస్తాయి. హీరో వెళ్లి అవతలి గ్యాంగుతో గొడవలు పడడం... అవతలి గ్యాంగ్ వీళ్ల మీద గొడవకు రావడం.. ఇలాంటి రిపీటెడ్ సీన్లతో ప్రేక్షకులను విసిగించాడు దర్శకుడు.

మరోవైపు ప్రేమకథలో ట్విస్టు బయటపడే వరకు వచ్చే సన్నివేశాలు కూడా అంతంతమాత్రంగానే సాగుతాయి. హీరోయిన్ కోసం హీరో వేసే వేషాలు.. ప్రపంచాన్ని మరిచిపోయి ప్రేమ ప్రేమ అంటూ అతను వెర్రెత్తిపోయే సీన్లు ఒక 'నిబ్బా' లవ్ స్టోరీ చూస్తున్న ఫీలింగ్ కలిగిస్తాయి.

కానీ ఈ మైనస్సులను కవర్ చేసేలా ప్రేమకథలో.. కుటుంబ సన్నివేశాల్లోని ఎమోషనల్ యాంగిల్ ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. ఇంటర్వెల్ దగ్గర్నుంచి కథానాయికతో ముడిపడ్డ సన్నివేశాలన్నీ కదిలించేస్తాయి. అలాగే తండ్రి పడే కష్టం గురించి హీరో కళ్లు తెరిపించే ఒక సన్నివేశం.. దాని ఫాలోఅప్ సీన్లు కూడా ప్రేక్షకుల గుండెల్ని తడి చేస్తాయి. ఇక క్లైమాక్స్ అయితే భావోద్వేగాలను పతాక స్థాయికి తీసుకెళ్తుంది. మిగతా సినిమా అంతా ఒకెత్తయితే.. క్లైమాక్సులో హీరో చెప్పే ఒక డైలాగ్ మరో ఎత్తు. సినిమాలో ఉన్న మైనస్సులన్నింటినీ ఆ ఒక్క డైలాగ్ కవర్ చేస్తుంది. ఐతే సినిమాలో ఎమోషనల్ సీన్లను మరీ లాగకుండా.. కొంచెం షార్ట్ చేసి ఉండొచ్చు అనే ఫీలింగ్ కలుగుతుంది. ఒక ఎపిక్ లవ్ స్టోరీ కాగల లక్షణాలు 'దీవానా'లో ఉన్నప్పటికీ.. వినోదం కోసం పెట్టిన ఫిల్లింగ్ సీన్ల వల్ల దీని అనుభూతి తగ్గి ఒక మోస్తరు స్థాయిలో నిలబడుతుంది. యూత్ మాత్రమే కాక కుటుంబ ప్రేక్షకులు కూడా కనెక్ట్ అయ్యే అంశాలు 'దీవానా'లో ఉన్నాయి.

నటీనటులు: హర్షిత్ రెడ్డి టాలెంట్ ఏంటో అతను చేసిన వెబ్ ఫిలిమ్స్.. సిరీసుల్లోనే చూశాం. ఇప్పుడు బిగ్ స్క్రీన్ మీద కూడా తన ప్రతిభను చాటుకున్నాడు. అచ్చమైన పక్కింటి కుర్రాడి పాత్రలో అతను ఒదిగిపోయే తీరు భలే ఉంటుంది. సినిమాలో తన పాత్ర కొన్నిసార్లు లవబుల్ గా ఉంటూ.. కొన్నిసార్లు చికాకు పెట్టి.. అంతిమంగా భావోద్వేగాలను పతాక స్థాయికి తీసుకెళ్తుంది. పూర్తిగా క్లోజప్ లో సాగే క్లైమాక్స్ సీన్లో అతను అద్భుతంగా హావభావాలు పలికించాడు. డైలాగులు కూడా బాగా చెప్పాడు. హీరోయిన్ స్నేహ మణిమేఘలై కూడా బాగా చేసింది. సగం సినిమా వరకు ఒక కోణంలో నడిచే తన పాత్ర.. తర్వాత ఊహించని టర్న్ తీసుకుని ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుంది. ఇలాంటి పాత్రను ఒప్పుకున్నందుకు ఆమెను అభినందించాలి. నరేష్ తండ్రి పాత్రలో గొప్పగా నటించాడు. తల్లి పాత్రలో ఝాన్సీ ఓకే. వేణు యల్దండి.. జీవన్.. రఘు కారుమంచి చిన్న చిన్న పాత్రల్లోనే మెప్పించారు. హీరో మిత్ర బృందంలో కనిపించిన ఆర్టిస్టులు బాగా చేశారు.

సాంకేతిక వర్గం: 'దీవానా'లో సాంకేతిక నిపుణుల పనితీరు ఆకట్టుకుంటుంది. ఈశ్వర్ చంద్ బీజీఎం చాలా బాగుంది. ఎమోషనల్ సీన్లలో మంచి అనుభూతి కలగడానికి స్కోర్ కూడా ఒక కారణం. ఈశ్వర్ పాటలు పర్వాలేదు. వంశీ పచ్చిపులుసు ఛాయాగ్రహణం నీట్ గా సాగింది. పతాక సన్నివేశాలను క్లోజప్స్ మీద నడిపించిన తీరు ఆకట్టుకుంటుంది. దాని వల్ల ఎమోషన్లు మరింత బాగా పండాయి. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. రచయిత-దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి అరంగేట్రంలో తన ముద్ర వేశాడు. డిఫరెంట్ పాయింట్ రాసుకుని దాన్ని ఎగ్జిక్యూట్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఎమోషనల్ సీన్ల వరకు రైటింగ్-టేకింగ్ రెండూ వేరే లెవెల్ అనిపిస్తాయి. కానీ మిగతా సన్నివేశాల్లో మాత్రం శ్రీకాంత్ ఆ ప్రమాణాలను అందుకోలేకపోయాడు. ఓవరాల్ గా రైటర్-డైరెక్టర్ గా శ్రీకాంత్ కు మంచి మార్కులే పడతాయి.

చివరగా: దీవానా.. టచింగ్ లవ్ స్టోరీ
రేటింగ్ - 2.75/5

Printed by Published by **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH** on behalf of **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH**, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor **RAGHURAMA RAJU KALIDINDI.** PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com